# కరీంనగర్ వార్త



కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 16, మే 2025 16 పేజీలు


## ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు మెరుగైన వైద్యమందించాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష.. జిల్లా ఆసుపత్రి తనిఖీ చేసిన కలెక్టర్ 16లో..

## వలస కార్మికుల పిల్లలకు విద్యా బోధన 9లో


























# పెద్దపల్లి అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం-ఎమ్మెల్యే

**43.30 లక్షల రూపాయల నిధులతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి అభివృద్దే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు అన్నారు. పెద్దపల్లిలో జిల్లా కలెక్టర్ నిధులు 16.30లక్షలతో ఐటిఐ కళాశాలలో కాంపౌండ్ వాల్, గ్రౌండ్ నుంచి డ్రైనేజీ నిర్మాణం, 15వ ఆర్థిక సంఘం నిధులు 27లక్షలతో పట్టణంలోని గవర్నమెంట్ హాస్పిటల్ పక్కన నూతన పబ్లిక్ టాయిలెట్స్, ఎల్లమ్మ గుండమ్మ చెరువుపై నూతన పబ్లిక్ టాయిలెట్స్ నిర్మాణం కోసం గురువారం శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. ముందుగా పెద్దపల్లి ఐటిఐ కళాశాలలో నూతనంగా నిర్మిస్తున్న అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్ సందర్శించి, జరుగుతున్న పనులను పరిశీలించారు. అనంతరం కాసేపు విద్యార్థులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పెద్దపల్లి ఐటిఐ కళాశాలలో కాంపౌండ్ వాల్ నిర్మాణం, సీసీ డ్రైనేజీ నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందని, అలాగే ఐటిఐ వాకర్స్ అసోసియేషన్ వారి విజ్ఞప్తి మేరకు త్వరలోనే వాకింగ్ ట్రాక్, చుట్టూ విద్యుత్ దీపాలు, అన్ని సౌకర్యాలు త్వరలోనే ఏర్పాటు చేస్తామని తెలిపారు. ప్రభుత్వ హాస్పిటల్ వద్ద నిత్యం వచ్చే ప్రజల దృష్ట్యా పబ్లిక్ టాయిలెట్, అలాగే మినీ ట్యాంక్ బండ్‌పై వచ్చే ప్రజల సౌకర్యార్థం అక్కడ కూడా పబ్లిక్ టాయిలెట్స్ నిర్మించడం జరుగుతుందని, పెద్దపల్లి పట్టణ అభివృద్ధికి అడగగానే నిధులు కేటాయిస్తున్నటువంటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పెద్దపల్లి పట్టణ ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఐటిఐ మైదానంలో నూతనంగా 8 కోట్ల రూపాయలతో ఏర్పాటు చేసిన అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్‌ను కూడా త్వరలోనే ప్రారంభోత్సవం చేసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, ఐటిఐ ప్రిన్సిపల్, మున్సిపల్ సిబ్బంది, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అధికారంలో ఏ పార్టీ ఉన్న మున్నూరు కాపులకు అన్యాయం

- రాష్ట్ర ప్రభుత్వం చేసిన కుల గణనలో మున్నూరు కాపు జనాభా తగ్గింది
- ఈసారి కేంద్రం చేపట్టనున్న లెక్కల్లో మున్నూరు కాపుల జనాభా పక్కాగా తేల్చాలి
- ముకాస రాష్ట్ర మాజీ అధ్యక్షులు కొండ దేవయ్య డిమాండ్

పెద్దపల్లి, ప్రభాతవార్త:




అధికారంలో ఏ పార్టీ ఉన్న మున్నూరు కాపులకు అన్యాయం జరుగుతుందని మున్నూరు కాపు సంఘం రాష్ట్ర తాజా మాజీ అధ్యక్షులు కొండ దేవయ్య ఆవేదన వ్యక్తం చేశారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణలో దాదాపు 40 లక్షల వరకు ఉన్న మున్నూరు కాపు జనాభా ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం చేసిన కులగణనలో తగ్గిందని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రం చేపట్టే కులగణనలో మున్నూరు కాపులు సర్వే చేసే సమయంలో వారి పేర్ల చివరన పటేల్ అని తప్పకుండా నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఇప్పటి వరకు మన సంఘంలో కొందరు మున్నూరు కాపులు కానీ వారు కూడా పదవుల్లో ఉండి పెత్తనం చెలాయిస్తున్నారని, ఇక అలా జరగకుండా కేవలం మున్నూరు కాపుల బలాన్ని చాటాలని అన్నారు. ఏ పార్టీలు అధికారంలో ఉన్నా మున్నూరు కాపులకు అన్యాయమే జరుగుతోందని అసంతృప్తి వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఏర్పాటు చేసిన మున్నూరు కాపు కార్పోరేషన్ కు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రతి జిల్లా కేంద్రంలో మున్నూరు కాపు సంఘం భవనాల నిర్మాణానికి నిధులు ఇస్తూ 2 ఎకరాల చొప్పున స్థలం కేటాయించాలని కోరారు. మున్నూరు కాపుల రాజకీయంగా, ఆర్థికంగా ఎదగాలంటే మన బలం, సత్తా చాటాలని అవసరముందన్నారు. కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా జనగణనతో పాటు చేపట్టబోయే కులగణనలో తెలంగాణ రాష్ట్రంలో మున్నూరు కాపుల లెక్క పక్కా తేల్చాలని డిమాండ్ చేశారు. మన వాటాను దక్కించుకోవడానికి గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు అవగాహన సమావేశాలు నిర్వహిస్తామని తెలిపారు. ఇందులో భాగంగా గ్రామ స్థాయిలో సంఘం అధ్యక్ష, కార్యదర్శులకు ఓటు హక్కు కల్పించి రాష్ట్ర స్థాయిలో ప్రజాస్వామ్య బద్ధంగా ఓట్ల ద్వారా రాష్ట్ర కమిటీ నియామకానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పెంట రాజేష్, నాయకులు తూముల శ్రీనివాస్, కొప్పుల మహేష్, కందుకూరి అంజయ్య, దండె వెంకటేశ్వర్లు, దొడ్ల మహేందర్, సాయి, బైరెడ్డి సాగర్, ఆకుల సాంబ, జొన్నల రవి, ఆకుల రాజిరెడ్డి, ఆడప లక్ష్మణ్, బత్తుల రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువత జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

గోదావరిఖని, ప్రభాతవార్త:

ఈ నెల 18న గోదావరిఖనిలోని జవహార్ లాల్ నెహ్రూ స్టేడియంలో సింగరేణి ఆధ్వర్యంలో నిర్వహించనున్న మెగా జాబ్ మేళాను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని రామగుండం ఎమ్మెల్యే సూచించారు. గోదావరిఖనిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జాబ్ మేళాకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను గురువారం ఎమ్మెల్యే గోదావరిఖని ఏసిపి మడత రమేష్, సింగరేణి ఆర్జీ 1 జిఎం డి.లలిత్ కుమార్, ఆర్జీ 2 జిఎం బి.వెంకటయ్యతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దాదాపు 100 పైగా కంపెనీలలో 3వేల పైచిలుకు ఉద్యోగాల భర్తీ కోసం ఈ మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు తెలిపారు. నిరుద్యోగ యువతకు ఈ ఒక మంచి అవకాశమని, ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిజిఎం పర్సనల్ కిరణ్ బాబు, ఎస్టేట్ కుమార్, ఎస్‌సి సివిల్ వర ప్రసాద్, సెక్యూరిటీ అధికారి వీరారెడ్డి తదితరులున్నారు.

# సత్తా చాటిన విద్యార్థి

గోదావరిఖని, ప్రభాతవార్త:



ఇటీవల వెలువడిన సిబిఎస్ఇ 10వ తరగతి ఫలితాలలో ఎన్టీపీసీ ఏరియాకు చెందిన విద్యార్థి సుహాస్ సత్తా చాటాడు. ఆర్ఎఫ్‌సిఎల్ టౌన్‌షిప్ లోని శ్రీ చైతన్య పాఠశాలలో చదువుతున్న సుహాస్ 500లకు గాను 480 మార్కులు సాధించి పాఠశాలలో టాప్ 3గా నిలిచాడు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రవి పుష్ప గుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో ఉన్నత విద్యను అభ్యసించి శిఖరాలను అందుకోవాలని అభిలాషించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు సత్యం దంపతులు, బంధువులు, స్నేహితులు అభినందనలు తెలియజేశారు.

# ప్రమాదాల నివారణకు టర్నింగ్ పాయింట్ మరమ్మత్తు చర్యలు

**గోదావరిఖని ఏసిపి మడత రమేష్**

**జిఎం ఆఫీస్ టర్నింగ్ పాయింట్‌ను పరిశీలించిన ఏసిపి**

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:



ప్రమాదాల నివారణకు టర్నింగ్ పాయింట్ మరమ్మత్తు చర్యలు చేపట్టడం జరుగుతుందని గోదావరిఖని ఏసిపి మడత రమేష్ గురువారం అన్నారు. గోదావరిఖని పట్టణంలోని సింగరేణి బి గెస్ట్ హౌస్ వద్ద జిఎం ఆఫీస్ మూల మలుపు వద్ద తరుచు ప్రమాదాలు జరుగడం వలన వాహనదారులు ప్రాణాలు కోల్పోవడం, గాయల పాలుకావడం, వాహనాలు దెబ్బతినడం జరుగుతుందని తెలిపారు. ప్రమాదాల నివారణ, ప్రజల, వాహనదారుల రక్షణ, సురక్షితంగా వారి వారి గమ్య స్థానాలకు చేరేలా మూలమలుపు వద్ద చేపట్టాల్సిన మార్పులు, మరమ్మత్తులు, నిర్మాణాల గురించి గురువారం ఏసిపి మడత రమేష్, రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వర్ రావు, గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్ర సేనా రెడ్డి, హెచ్‌కెఆర్, ఆర్ అండ్ బి అధికారులతో చర్చించారు. ఒక నివేదిక ఉన్న అధికారులకు ఇవ్వడం జరుగుతుందని ఈ సందర్భంగా ఏసిపి తెలిపారు.

## పెద్దపల్లి వార్త

# కాంగ్రెస్ పాలనలో రోడ్డెక్కి అన్నదాత ఆందోళన చేసే దుస్థితి

**ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి, రైతు ఖాతాల్లో నదు జమ చేయాలి**

**మాజీ ఎమ్మెల్యే, బిజెపి జాతీయ కౌన్సిల్ సభ్యులు గుజ్జుల**

పెద్దపల్లి, ప్రభాతవార్త:



కాంగ్రెస్ పాలనలో రోడ్డెక్కి అన్నదాత ఆందోళన చేసే దుస్థితి ఏర్పడుతుందని మాజీ ఎమ్మెల్యే, బిజెపి జాతీయ కౌన్సిల్ సభ్యులు గుజ్జుల రామక్రిష్ణా రెడ్డి అన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని గురువారం పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ వ్యవసాయ మార్కెటుయార్డు నిర్వహణ తీరుపై అసంతృప్తిని వ్యక్తం చేశారు. కాంక్రీటు నిర్మాణ పనులను ఇష్టానుసారంగా చేపట్టడం మూలంగా వర్షపు నీరు నిలిచి ధాన్యం పెద్ద మొత్తంలో నాశనం అయ్యిందన్నారు. ధాన్యాన్ని నిలువ చేసే ప్లాట్ ఫాములను అడ్డదిడ్డంగా నిర్మించారని, కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. అధికారులు వెంటనే స్పందించి జిల్లాలోని కొనుగోలు సెంటర్లలో ఉన్న ధాన్యాన్ని తూకంపెట్టి కొనుగోలు చేసి, రైతుల ఖాతాల్లో నగదు జమ చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో జిల్లా కలెక్టర్ చొరవ చూపాలని అన్నారు. అదేవిధంగా అకాల వర్షాల కారణంగా నష్టపోయిన మొక్కజొన్న, మామిడి రైతుల వివరాలను సేకరించి వారికి సైతం నష్టపరిహారాన్ని అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. జిల్లాలోని మొక్కజొన్న, మామిడిరైతుల వివరాలను ప్రభుత్వానికి అందించాలని అధికారులకు తెలిపారు. రైతులకు న్యాయం జరిగే వరకు బిజెపి అండగా ఉంటుందని రైతులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి, ఠాకూర్ రాంసింగ్, జంగ చక్రధర్ రెడ్డి, పల్లె సదానందం, పర్శ సమ్మయ్య, గనవేన రాజేందర్, బెజ్జంకి దిలీప్ కుమార్, శివంగారి సతీష్, పెండ్యాల కుమార్, మోర మనోహర్, చాతరాజు రమేష్, రాజం కొమురయ్య, మేరుగు రవీందర్, ఎండి ఫహీం, చాతరాజు నరేష్, పిట్ట భాస్కర్, అభి, రేవెల్లి సందీప్, తూడి రవీందర్, కోల హిమగిరి, బొద్దు మల్లయ్య, వేల్పుల వెంకటేష్, దూలం సతీష్ తదితరులున్నారు.

# మెగా జాబ్ మేళా ఏర్పాట్లను పరిశీలించిన ఏసిపి, జిఎం

గోదావరిఖని, ప్రభాతవార్త:



ఈ నెల 18న గోదావరిఖనిలోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో సింగరేణి ఆధ్వర్యంలో నిర్వహించనున్న మెగా జాబ్ మేళాకు ఏర్పాట్లను గోదావరిఖని ఏసిపి మడత రమేష్, సింగరేణి ఆర్జీ 1 జిఎం డి.లలిత్ కుమార్‌లు గురువారం పరిశీలించారు. జాబ్ మేళాకు హాజరై నిరుద్యోగ యువతీ యువకులకు సరిపడు షామియానాలు, చల్లదనం కొరకు కూలర్స్, త్రాగునీరు, హెల్ప్ డెస్క్ కౌంటర్లు, రిజిస్ట్రేషన్ కౌంటర్లు, ఇంటర్వ్యూల కొరకు ప్రత్యేక స్టాల్స్, స్టేజీ ఏర్పాట్లు, అభ్యర్థుల ఎంట్రీ, ఎగ్జిట్ దారుల గురించి, పోలీస్ బందోబస్త్ ఏర్పాట్లపై అధికారులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఇన్స్పెక్టర్ ఇంద్ర సేనా రెడ్డి, డిజిఎం పర్సనల్ కిరణ్ బాబు, ఎస్‌సి సివిల్ వర ప్రసాద్, వసంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వాస్పత్రిలో సాధారణ ప్రసవాల సంఖ్య పెంచాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

స్సుల్తానాబాద్, ప్రభాతవార్త:
ప్రభుత్వ ఆసుపత్రులలో జరిగే సాధారణ ప్రసవాల సంఖ్యను పెంచాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో ఔట్ పేషెంట్ల సంఖ్య పెరగాలని, జనరల్ వార్డ్, ఓపి రూము, మాతా శిశు వార్డు తదితర విభాగాలను కలెక్టర్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రసూతికి దగ్గరగా ఉన్న గర్భిణి స్త్రీలను ఫాలో అప్ చేస్తూ ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవం జరిగేలా చూడాలన్నారు. ఎంపిడిఓ కార్యాలయం తనిఖీ....సుల్తానాబాద్ ఎంపీడీవో కార్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందిరమ్మ ఇండ్లకు, రాజీవ్ యువ వికాసం పథకానికి లబ్ధిదారుల ఎంపిక ప్రభుత్వ నిబంధనల ప్రకారం పూర్తి పారదర్శకంగా జరగాలని, లబ్ధిదారుల వివరాలను త్వరగా కలెక్టరేట్‌కు సమర్పించాలని ఆదేశించారు. అనంతరం సుల్తానాబాద్ పట్టణం లోని డంపింగ్ యార్డ్ ను కలెక్టర్ పరిశీలించారు. పట్టణ అవసరాలు పెరుగుతున్న నేపథ్యంలో మరోచోట డంపింగ్ యార్డ్ ఏర్పాటుకు అనువైన స్థలం



ఎంపిక చేయాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ కు సూచించారు. జిల్లా కలెక్టర్ వెంట ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమాదేవి, ఎంపిడిఓ దివ్య దర్శన్ రావు, మున్సిపల్ కమిషనర్ నియజ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షంతో నష్టపోయిన కుటుంబాన్ని ఆదుకుంటాం

**మూగజీవులు మృతితో చలించిన ఎమ్మెల్యే**
**-రూ.21,500 తక్షణ సహాయం**
**-ఇందిరమ్మ ఇల్లు మంజూరుకు కృషి చేస్తా**
**-ఎమ్మెల్యే విజయరమణ రావు**

ఓదెల ప్రభాతవార్త:
ఓదెల మండలం లోని మడక గ్రామస్తులైన వేల్పుల రాజ కొమురయ్య కు చెందిన 26 మేకలు మరియు గొర్రెలు వర్షం కారణంగా కరెంటు వైర్ తెగి పడడం వలన కరెంట్ షాక్ తో మరణించడంతో గురువారం బాధిత కుటుంబాన్ని స్థానిక నాయకులతో పాటు అధికారులతో కలిసి పరామర్శించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు మేకలు గొర్లు చనిపోవడంతో వారి కుటుంబ పరిస్థితులను చూసి చల్నిచిన ఎమ్మెల్యే బాధిత కుటుంబనికి రు. 21,500 / రూపాయల ఆర్థిక సహాయం అందించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ గొర్రెల పెంపకం పై ఆధారపడి జీవనం కొనసాగిస్తున్న కుటుంబం ఈ ప్రమాదం వల్ల ఎంతో నష్టపోయారని ఈ కుటుంబానికి తాము అండగా ఉంటామని చెప్పారు సీఎం మరియు విద్యుత్ శాఖ ఉన్నతాధికారులతో మాట్లాడి అవసరమైన సహకారాన్ని బాధిత కుటుంబానికి అందించాలని కోరారు దీనికి వారు సానుకూలంగా స్పందించారని చెప్పారు ప్రభుత్వ పరంగా కూడా సహాయాన్ని అందిస్తామన్నారు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తానని భరోసా ఇచ్చారు అదేవిధంగా సంబంధించిన అధికారులు తొందరగా నివేదికలు తయారుచేసి పంపించాలని వారికి సూచించారు ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఎడి. మధుకర్, సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి, తహసిల్దార్ సునీత, మండల పశు వైద్యాధికారి డాక్టర్ టి.మల్లేశం ఎఈ మోహన్ నాయక్,మడక గ్రామ కాంగ్రెస్ నోముల సాగర్ రెడ్డి, నిరంజన్ రెడ్డి ,



సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి, సీనియర్ నాయకులు చీకట్ల మొండయ్య, ఓదెల మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, సింగిల్ విండో మాజీ చైర్మన్ గోపు నారాయణరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చొప్పరి రాజయ్య, చింతం కుమారస్వామి రెడ్డి రజినీకాంత్, తీర్థాల వీరయ్య నాగపూర్ రవి, వంగ రాయమల్లు, దాసరి కోటి, రాచర్ల రాకేష్, వేల్పుల కుమార్ స్థానిక నాయకులతో పాటు మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీ లు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**అదనపు కలెక్టర్‌కు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు కలవేన శంకర్ వినతి**

పెద్దపల్లి, ప్రభాతవార్త:



అకాల వర్షాలకు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు కలవేన శంకర్ డిమాండ్ చేశారు. సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో గురువారం అదనపు కలెక్టర్ డి.వేణుకు గురువారం ఆయన వినతి పత్రాన్ని సమర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూరైతుల విషయంలో నిరక్ష ్యం తగదని మండిపడ్డారు. వెంటనే కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, అకాల వర్షాలకు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం, కార్యవర్గ సభ్యులు కడారి సునీల్, కోడం స్వామి తదితరులున్నారు.

## మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ జన్మదిన వేడుకలు

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ దాసరి మమతా ప్రశాంత్ రెడ్డి జన్మదిన వేడుకలను వారి స్వగృహంలో బిఆర్ఎస్ పెద్దపల్లి పట్టణ, మండల శాఖల ఆధ్వర్యంలో గురువారం గనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంచారు. ఈ కార్యక్రమంలో దాసరి ప్రశాంత్ రెడ్డి, బిఆర్ఎస్ పెద్దపల్లి పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజ్ కుమార్, టిఆర్ఎస్ జిల్లా కోఆర్డినేటర్ కోయడ సతీష్ గౌడ్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులు కలెసెట్టి బిక్షపతి, పెంచాల శ్రీధర్, పెద్ది వెంకటేష్, వెన్న రవీందర్, పల్లె మధు, నాంసాని సరేష్ బాబు, బొడ్డుపల్లి రామ్మూర్తి, దాసరి శ్రీనివాస్, రేవల్లి స్వామి, లవన్ కుమార్, కనుకుర్తి కార్తీక్, ప్రేమ్ కుమార్, శ్రీనివాస్, బొంకూరి అఖిల్, రామగిరి చంద్రమోళి, జావిద్, ఫహీం, ఆదిల్, ఖాదర్, రఫీక్, లక్ష ్మణ్ గౌడ్, మనోజ్ కుమార్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు డయల్ యువర్ డిఎం కార్యక్రమం

సత్తుపల్లి మే 15 ప్రభాతవార్త:.
సత్తుపల్లి డిపోలో డయల్ యువర్ డిపో మేనేజర్ ప్రోగ్రాం శుక్రవారం ఉదయం 11 గంటల నుంచి 12:00 వరకు ఏర్పాటు చేసినట్లు సత్తుపల్లి డిపో మేనేజర్ యు. రాజ్యలక్షి ్మ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రయాణికులు శుక్రవారం ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు ఫిర్యాదులు, సలహాలు, సూచనల కొరకు 9959225962 కు ఫోన్ చేసి మాట్లాడవచ్చునని అన్నారు.ఈ సదా అవకాశాన్ని సత్తుపల్లి డిపో పరిధిలోని ప్రయాణికులు అందరూ వినియోగించుకోవాలని ఆమె కోరారు.

## నేరాలు-దారుణాలు

## ఈత సరదాతో యువకుడు మృతి

**కుటుంబంలో విషాద ఛాయలు**

ప్రభాతవార్త ఎలిగేడు:



స్నేహితులతో సరదాగా గడిపేందుకు వచ్చి ఈత రాకపోవడంతో బావిలో పడి యువకుడు మృతి చెందడంతో మృతిని కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి జూలపల్లి ఎస్సై సనత్ కుమార్ కథనం ప్రకారం గోదావరిఖని జై భీమ్ నగర్కు చెందిన ముస్కు రాజీవ్ గాంధీ 36 బుధవారం ఎలిగేడు మండలం ముప్పిరి తోట గ్రామంలో జరిగే శ్రీ వెంకటేశ్వర స్వామి రథోత్సవం జాతర చూసేందుకు స్నేహితులతో వచ్చాడని ఎస్ఐ తెలిపాడు సాయంత్రం సమయంలో స్నేహితులతో కలిసి సరదాగా ఈత కొట్టడానికి బావి దగ్గరికి వెళ్లి ప్లాస్టిక్ డబ్బాతో ఈతకు దిగగా దెబ్బకు రంధ్రం ఉండడంతో నీరు చేరి ప్రమాదవశాత్తు నీటిలో మునిగి మృతి చెందాడు ఒక్కగా నొక్క కొడుకు మృతి చెందడంతో తల్లి చెల్లెల్ల రోదనలు పలువురిని కంటతడి పెట్టించాయి తండ్రి మృతి చెందడంతో గోదావరిఖనిలో చిన్న షాప్ పెట్టుకుని సింగరేణి కాంట్రాక్టు లేబర్గా పనులు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడన్నారు పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పజెప్పినట్టు ఎస్సై తెలిపారు

## అక్రమ రవాణా ఇసుక ట్రాక్టర్ పట్టివేత

బోయినిపల్లి ప్రభాత వార్త:



బుధవారం పెట్రోలింగ్ డ్యూటీలో భాగంగా బోయినిపల్లి మండలం కోరం గ్రామ శివారులోని కొండపోచమ్మ శివారు ప్రాంతంలో టిఎస్ 02 యుబి 2078, టిఎస్ 02 యుబి 2079 నెంబర్ల గల ట్రాక్టర్‌లో అక్రమంగా ఇసుకను ఎలాంటి పర్మిషన్ లేకుండా వేములవాడ మూల వాగు నుండి కోరం గ్రామానికి రవాణా చేస్తుండగా ఆ ట్రాక్టర్, డ్రైవర్ మొగిళి, వెంకటేష్ లను అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ తీసుకువచ్చి కేసు నమోదు చేసి జ్యూడిషియల్ రిమాండ్ పంపించడం జరిగిందని ఎస్ఐ తెలిపారు. ఎవరైనా అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక తరలించినట్లయితే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి జైలుకు పంపిస్తామని తెలిపారు.

## పోలీసులచే వాహనాల తనిఖీలు

**- 16 వాహనాలు సీజ్**

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలంలోని రెడ్డిపల్లి, కోర్కల్ గ్రామాల వద్ద గురువారం వీణవంక శిక్షణ ఎస్ఐ సాయికృష్ణ ఆధ్వర్యములో పోలీసులు వాహనాల పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనాలు తనిఖీ చేయగా ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంగించిన నంబర్ ప్లేట్ లేని 16 వాహనాలు సీజ్ చేసి పలువురికి జరిమానాలు విధించారు. రోడ్డు భద్రతకు ప్రజలు సహకరించాలని కోరారు.

## పేకాట రాయుళ్ల అరెస్ట్

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:
మండలంలోని ఎదులాపూర్ గ్రామ శివారులో, బుధవారం సాయంత్రం పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకు తీసుకున్నట్లు స్థానిక ఎస్సై వెంకటేష్ తెలిపారు పూర్తి సమాచారం మేరకు పేకాట స్థావరంపై దాడి చేసినట్లు ఎస్సై వెంకటేష్ తెలిపారు పేకాట రాయుళ్ల వద్ద నుండి 1,28,780 రూపాయలు ఐదు ఫోన్ లు సీజ్ చేయడం. ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ఆయన తో పాటు సిబ్బంది అయినా శ్రీశైలం, లక్షీ ్మరాజం, సదానందం మరియు మునీర్ పాషా పాల్గొన్నారు.

## న్యాయవాదుల గుమస్తా సంఘం ఎన్నిక

*జనగామ టౌన్, మే 15 (ప్రభాతవార్త) :*



జనగామ జిల్లాకోర్టు ప్రాంగణంలో న్యాయవాదుల గుమస్తా సంఘంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బైరి శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా వల్లూరి నరేష్, ప్రధాన కార్యదర్శిగా వేల్పుల మల్లేష్, సహకార్యదర్శిగా షాడ శ్రవణ్, ఆర్గనైజర్‌గా బత్తుల రాంబాబు, కోశాధికారిగా మారబోయిన ఉపేందర్‌లను ఎన్నుకోగా, కార్యవర్గ సభ్యులుగా తోకల రమేష్, గూడెపు అశోక్, రాపాక ఆంజనేయులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యక్షులు వల్లూరి నరేష్ మాట్లాడుతూ పోటీలేకుండా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం చాలా సంతోషంగా ఉందని, ఇలాగే పనిలో అందరం కలిసి ముందుకు వెళుతూ సమస్యలను కూడా పరిష్కరించుకుందామని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు ఎండి కాజా పాషా, పుస్కూరి రఘు, ఏదునూరి పోచయ్య పాల్గొన్నారు.

## చౌడారం కస్తూర్బా పాఠశాలలో వేసవి వసతి శిక్షణ శిబిరం

*జనగామ రూరల్, మే 15 (ప్రభాతవార్త) :*



జనగామ మండలం చౌడారం గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో నిర్వహించే వేసవి వసతి శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని స్పెషల్ ఆఫీసర్ డి.రాణి తెలిపారు. వేసవి వసతి శిక్షణ శిబిరములో స్పీడ్ మ్యాథ్స్, స్పోకెన్ ఇంగ్లీష్, కంప్యూటర్ స్కిల్స్, ఒకేషనల్ ఆర్ట్ అండ్ క్రాఫ్ట్, యోగ, గేమ్స్, సింగింగ్, డాన్సింగ్‌లలో 15రోజుల శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు సమ్మర్ క్యాంప్ స్టేషనరీ కిట్స్ జీసీడీఓ గౌసియా బేగం డిస్ట్రిబ్యూట్ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కిట్స్‌లో చార్ట్స్, క్రాఫ్ట్ పేపర్స్, వాటర్ కలర్స్, స్కెచెస్, పెన్ పెన్సిల్స్ మొదలైన వాటిని సమ్మర్‌క్యాంప్‌లో వినియోగించుకోవడం కోసం విద్యార్థినిలకు ఇవ్వడం జరిగిందని తెలిపారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం అందచేత

*బచ్చన్నపేట, మే 15 (ప్రభాతవార్త) :*



బచ్చన్నపేట మండలంలోని చిన్నరామన్‌చర్ల గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన రామగల్ల కార్నెల్ కుటుంబాన్ని గ్రామ మాజీ సర్పంచ్ పిన్నిటి కావ్యశ్రీ బాపురెడ్డి పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఆరు నెలలలో ఒకే కుటుంబంలో ముగ్గురు మరణించడంతో వారి కుటుంబంలో మనోధైర్యాన్ని నింపాలని కోరుకుంటూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ 25కిలోల బియ్యం సాయంగా అందజేశారు. అదేవిధంగా గ్రామానికి చెందిన న్యాయవాది నక్క సిద్ధులు వేయి రూపాయలు ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అంబేద్కర్ యువజన సంఘ నాయకులు గాదెపాక దినేష్, గొల్లూరి సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## కనువిప్పు కలగని ఇసుకరాయుళ్లు

### - అక్రమ ఇసుక రవాణాపై ప్రత్యేక దృష్టిసారించిన పోలీసులు

*బచ్చన్నపేట, మే 15 (ప్రభాతవార్త) :*



బచ్చన్నపేట మండలంలో అక్రమ రవాణా చేస్తున్న ఇసుకాసురులపై పోలీస్ బాస్‌ల ఆదేశాల మేరకు గత మూడు నెలలుగా స్థానిక పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. మూడు నెలల్లో పలువురి ట్రాక్టర్లను సీజ్ చేసి కేసులు నమోదు చేసి స్థానిక తహసీల్దార్‌కు ఆర్‌టీఓ కు అప్పగిస్తున్నారు. అక్రమ రవాణాను ఉపేక్షించేది లేదని, బచ్చన్నపేట నుండి పోచన్న పేట, కొలన్‌పాక శివారు పరిధి వరకు గల వాగుపై అక్రమ రవాణాను నివారించేందుకుగాను ప్రత్యేక దృష్టి సారించామన్నారు. పోచన్నపేట శివారు వాగు నుండి కొలనుపాకకు చెందిన రెండుట్రాక్టర్లలో ఇసుక తరలిస్తుండగా పెట్రోలింగ్ లో భాగంగా పట్టుకొని సీజ్ చేశామన్నారు. ఒక్కో ట్రాక్టర్ పై ఆర్‌టీఓ కేసుల వల్ల దాదాపు 30 నుండి 60వేల వరకు ఖర్చులు వస్తున్నప్పటికీ ఇసుక దందా మానడం లేదని, అక్రమ ఇసుకాసూరులకు ఇకనైనా కనువిప్పు కలగాలని పోలీసులు వెల్లడించారు.

## మండలాధ్యక్షుడిగా వగలబోయిన యాదగిరినే కొనసాగించాలి

### -కాంగ్రెస్‌పార్టీ అన్ని గ్రామ శాఖల అధ్యక్షులు

*తరిగొప్పుల, మే 15 (ప్రభాతవార్త) :*

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా వగలబోయిన యాదగిరినే కొనసాగించాలని, తమపూర్తి మద్దతు ఆయనకే అని తెలుపుతూ, అన్ని గ్రామ శాఖల అధ్యక్షులు, సీనియర్ నాయకులు, యూత్ నాయకులు, కార్యకర్తలు మండల కేంద్రంలో గురువారం ఏకగ్రీవ తీర్మానం చేసి దాని ప్రతిని జిల్లా నాయకత్వానికి పంపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిన్నటి రోజున కొందరు స్వంత పార్టీ నాయకులు వారికి వారే సమావేశం ఏర్పాటు చేసుకొని మండలాధ్యక్షుడు యాదగిరి ఒంటెద్దు పోకడలకు పోతున్నాడని విమర్శించడం సమంజసం కాదని, ఈ అసత్య వాక్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అన్నిగ్రామాల సమూహామే మండలమని, స్థానికుడికే మండల అధ్యక్ష బాధ్యత అప్పగించాలనడంలో వారి స్వార్థ బుద్ధి స్పష్టంగా కనిపిస్తుందని మండిపడ్డారు. పార్టీ సంక్షేమ ఫలాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు మండల అధ్యక్షుడు అహర్నిశలు కృషి చేస్తున్నారని, ఇటువంటి పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే అధిష్టానం చూస్తూ ఊరుకోదని అన్నారు. అనంతరం మండల అధ్యక్షుడు యాదగిరి మాట్లాడుతూ 2006 వ సంవత్సరం నుండి కాంగ్రెస్ పార్టీలో ఉంటూ పార్టీ బలోపేతానికి కృషిచేస్తున్నానే తప్ప, తన స్వార్థ ప్రయోజనానికి ఏనాడు పార్టీని వాడుకోలేదన్నారు.పార్టీ కష్టకాలంలో ఉన్నప్పటినుండి ఇప్పటి వరకు పార్టీ కుటుంబ సభ్యులందరి సమన్వయ పర్చుకుంటూ మండలాభివృద్ధికే పనిచేస్తూ వస్తున్నానని, కొందరి కోవర్ట్ నాయకుల కల్లబొల్లి మాటలు నమ్మి మోసపోకుండా,పార్టీ వ్యతిరేక విధానాలకు పాల్పడకుండా,రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళుతూ కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా అందరం కలిసి కట్టుగా పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు బ్యంగి శివ కుమార్, ఇంద్రారెడ్డి, మెర్గోజు నరహరి, బైకాని బాలరాజు, దామెర లూక, సాయిరెడ్డి, ఎర్రవెల్లి పోచయ్య,సుంకు అంజయ్య, అరుణ్ రెడ్డి, ఎడ్లనవీన్, అన్ని గ్రామశాఖల అధ్యక్షులు, యూత్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## దుర్గామాత ఉత్సవాలకు హాజరైన మాజీ ఎమ్మెల్యే

*రఘునాథపల్లి, మే 15 (ప్రభాతవార్త) :*



రఘునాథపల్లి మండలంలోని ఖిలాషాపూర్ గ్రామంలో దుర్గామాత ఉత్సవాలకు గురువారం స్టేషన్‌ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య పాల్గొని నియోజకవర్గ ప్రజలు ఎల్లప్పుడూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఆనందంగా ఉండాలని ప్రత్యేక పుజాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వై కుమార్ గౌడ్, మండల కో-ఆర్డినేటర్ ముసిపట్ల విజయ్, మండల సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ గవ్వని నాగేశ్వర్‌రావు, కొమురవెల్లి దేవస్థాన మాజీ డైరెక్టర్ కావటి రాజయ్య, మండల యూత్ అధ్యక్షులు దుబ్బాక హరీష్ గౌడ్, మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ ప్రతినిధులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## బైక్ అదుపుతప్పి వ్యక్తి మృతి

*(ప్రభాతవార్త), వెంకటాపూర్(రామప్ప):*

బైక్ అదుపుతప్పి వ్యక్తి మృతి చెందిన సంఘటన వెంకటాపూర్ మండలం నల్లగుంట గ్రామ శివారులో గురువారం సాయంత్రం చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన సమాచారం ప్రకారం.. జవహర్ నగర్ గ్రామానికి చెందిన పసుల ప్రశాంత్(25) వెంకటేశ్వర్లపల్లి కి వివాహానికి బైక్ పై వెళ్లి వస్తుండగా నల్లగుంట గ్రామ శివారులో మలుపు వద్ద బైక్ అదుపుతప్పి పడిపోగా అక్కడికక్కడే మృతి చెందాడు. గ్రామస్తులు 108 కి సమాచారం అందించి అంబులెన్స్ లో ములుగు ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ములుగు ఏరియా హాస్పిటల్ కి తరలించారు. మృతుడికి తల్లి, ఇద్దరు తమ్ముళ్ళు ఉన్నారు. ఈ విషయమై కేసు నమోదు చేసినట్లు వెంకటాపూర్ ఎస్సై సతీష్ తెలిపారు.

## తెలంగాణ గవర్నర్ కలిసిన కేయూ విసి ఆచార్య ప్రతాప్‌రెడ్డి


*ఎడ్యుకేషన్ కేయూ, మే 15 (ప్రభాతవార్త) :*



కాకతీయ విశ్వవిద్యాలయ 23వ స్నాతకోత్సవ" నిర్వహణ నిమిత్తం కాకతీయ విశ్వవిద్యాలయ ఛాన్సలర్, తెలంగాణా రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్‌వర్మ ను, అనుమతిని కోరుతూ హైదరాబాద్ రాజ్ భవన్ లో వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి కలిసినట్టు రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం ఒక ప్రకటనలో తెలిపారు, జూలై మొదటివారం లో స్నాతకోత్సవ నిర్వహణకు సూత్రప్రాయంగా అంగీకారించినట్టు తెలిపారు. పరిక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల వైస్ ఛాన్సలర్ వెంట ఉన్నారు.

## ఫార్మసి కళాశాల ప్రిన్సిపాల్‌గా ఆచార్య కృష్ణవేణి

*ఎడ్యుకేషన్ కేయూ, మే 15 (ప్రభాతవార్త) :*



కాకతీయ విశ్వవిద్యాలయ ఫార్మసీ కళాశాల నూతన ప్రిన్సిపాల్ అండ్ హెడ్‌గా ఆచార్య జే. కృష్ణవేణిని రెండు సంవత్సరాల కాలానికి నియమిస్తూ రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం ఉత్తర్వులు జారిచేశారు. ఆచార్య కృష్ణవేణి ప్రస్తుత ప్రిన్సిపాల్ ఆచార్య ఎన్.ప్రసాద్ నుంచి బాధ్యతలు స్వీకరిస్తారు. ఆచార్య కృష్ణ వేణి నేతృత్వం లో 4 గురు పరిశోధకులు తమ పీహెచ్‌డీ పట్టా సాధించారు. ఆచార్య కృష్ణవేణి జాతీయ సేవ పథకం ప్రోగ్రాం ఆఫీసర్‌గా, వసతి గృహ సంయుక్త సంచాలకులు గా, పార్శ్య ప్రణాళిక అధ్యక్షురాలుగా పని చేశారు. పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు ఆచార్య కృష్ణవేణిని అభినందించారు.

# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు : ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్

జగిత్యాల రూరల్, ప్రభాతవార్త :



జగిత్యాల మండలం రూరల్ కల్లెడ గ్రామంలో పొలాస వ్యవసాయ కళాశాల ఆధ్వర్యంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అన్నదాతల అవగాహన కార్యక్రమం లో జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పాల్గొన్నారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇది రైతులకు ఒక మంచి కార్యక్రమం రైతు విజ్ఞాన కేంద్రం ను కల్లేడ లో ఏర్పాటుకు ప్రతిపాదన చేయాలని దానికి నా సహకారం ఉంటుంది అని అన్నారు. క్రిషి విజ్ఞాన కేంద్రం సైతం జగిత్యాల కు మంజూరు కోసం ఎంపీ అరవింద్ తో కలిసి కేంద్ర మంత్రులను కలవడం జరిగిందని ఈకార్యక్రమాన్ని దేశ వ్యాప్తంగా అమలు చేస్తున్న సైంటిస్ట్ లకు అభినందనలు తెలిపారు. రైతులు కాలానికి అనుగుణంగా వ్యవసాయ నూతన సాంకేతికత ఉపయోగంతో పంట మార్పిడి తో అత్యధిక దిగుబడి వచ్చి లాభాలు ఆర్జించవచ్చు అని రైతులు తప్పనిసరిగా భూసార పరీక్షలు చేయడం వల్ల ఉపయోగం ఉంటుందన్నారు. నిత్యం ఫెర్టిలేజర్ ఎరువుల పై ఆధారపడటం వల్ల భూసారం దెబ్బతింటుంద ని రైతులు శాస్త్రవేత్తల సలహాలు సూచనలు తీసుకోవడం వల్ల రైతులకు ఉపయోగం ఉంటుంది అన్నారు. ఈ కార్యక్రమంలో పి జె టి ఎ యు వైస్ చాన్సలర్ జానయ్య,ఎ డి ఆర్ శ్రీలత, ఎ డి సైద నాయక్ ,జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్ ,శ్యాం ,స్వాతి, ఎ డి ఎ తిరుపతి నాయక్, బలరాం,సైంటిస్ట్ వ్యవసాయ అధికారులు, రైతులు ,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వేతనాలు,పెన్షన్లు రాక గ్రంథాలయ సిబ్బంది ఇబ్బందులు

జగిత్యాల టౌన్, ప్రభాత వార్త:



చాలీ చాలని వేతనాలతో,పెన్షన్ డబ్బులతో కాలం వెళ్లదీస్తున్న గ్రంథాలయ సంస్థ ఉద్యోగులకు వేతనాలు,పెన్షనర్లకు పెన్షన్ డబ్బులు గత 2 నెలల నుంచి రాక కుటుంబ పోషణ భారంగా మారిందని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.గురువారం జిల్లా కేంద్రంలోని పెన్షనర్స్ అసోసియేషన్ కార్యాలయంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగుల,పెన్షనర్ల సమావేశం జరిగింది.ఈ సమావేశంలో హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ ప్రతి నెల సక్రమంగా వేతనాలు రాక పోవడంతో గ్రంథాలయ సంస్థల ఉద్యోగులు,పెన్షనర్లు నిత్యావసర సరుకుల కోసం,వైద్య సేవల కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితి ఉందన్నారు.మీ వేతనాలు,పెన్షన్లు వస్తాయని నమ్మకం మాకు లేదని అప్పులు ,అరువు దొరక్క పస్థులు ఉండాల్సిన దయనీయ పరిస్థితిలో గ్రంథాలయ సంస్థ ఉద్యోగులు,పెన్షనర్లు కొట్టుమిట్టాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే గ్రంథాలయ సంస్థల ఉద్యోగులకు రెండు మాసాల వేతనాలు,పెన్షనర్లకు పెన్షన్ డబ్బులు చెల్లించాలని డిమాండ్ తో రాష్ట్ర ఆర్థికమంత్రి భట్టి విక్రమార్క కు,రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ డాక్టర్ రియాజ్ లకు ఫ్యాక్స్ ద్వారా వినతిపత్రం హరి ఆశోక్ కుమార్ పంపారు .ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్,ఉపాధ్యక్షుడు వెల్ముల ప్రకాష్ రావు,కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం, ఆర్గనైజింగ్ కార్యదర్శి కే.సత్యనారాయణ,నాయకులు నీలగిరి జగదీశ్వర్ రావు,కే.మధుసూదన్ రావు,తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

బీర్ పూర్, ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలం తుంగూరు గ్రామంలో నిరుపేద కుటుంబాలకు మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ గుడిసే జితేందర్ యాదవ్ కృషితో మంజూరు అయినటువంటి సీఎం సహాయ నిధి చెక్కులు వెన్నె లత 30 వేలు, పాముల అక్షయ్ 21,500, మొత్తం 51, 500 రూపాయల విలువగల చెక్కులను జీవన్ రెడ్డి ఆదేశానుసారం వారి కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ సీనియర్ నాయకులు జితేందర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ పుదురి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## యావర్ రోడ్డు విస్తరించాలని కేంద్ర మంత్రిని కోరిన జగిత్యాల బీజేపీ నేతలు

జగిత్యాల బ్యూరో ,ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా కేంద్రంలోని యావర్ రోడ్డు విస్తరించాలని కోరుతూ జగిత్యాల బిజెపి నేతలు కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. గురువారం బిజెపి రాష్ట్ర నాయకుడు ముదిగంటి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో జగిత్యాల బీజేపీ నేతలు హైదరాబాదులోని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని కలిసి వివిధ సమస్యలపై చర్చించారు. ముఖ్యంగా జిల్లా కేంద్రంలోని యావర్ రోడ్డు అత్యంత ఇరుకుగా ఉండి అనేక ప్రమాదాలకు కారణమవుతున్న విషయాన్ని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ప్రతి ఎన్నికల్లో యావర్ రోడ్ విస్తరణ అంశాన్ని ప్రతి పార్టీ నాయకుడు లేవనెత్తి ప్రయోజనాలు పొందడం జరుగుతుందే కానీ ఏ ఒక్క నాయకుడు కూడా రోడ్డు విస్తరణ పై దృష్టి సారించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. యావర్ రోడ్ విస్తరణ కోసం కేంద్ర మంత్రి చొరవచూపి సమస్యను పరిష్కరించాలని కోరారు.సానుకూలంగా స్పందించిన మంత్రి కిషన్ రెడ్డి సమస్య పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కేంద్ర మంత్రిని కలిసిన వారిలో సీనియర్ బిజెపి నాయకులు సిపెల్లి రవీందర్, లింగంపేట శ్రీనివాస్, ఆంకార్ సుధాకర్, చంద్రశేఖర రావు, కిషోర్ సింగ్ తదితరులు ఉన్నారు.

## భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలో తిరంగా యాత్ర

జగిత్యాల టౌన్ ,ప్రభాత వార్త :



ఆపరేషన్ సింధూర్ సక్సెస్ అయిన సందర్భంగా భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలో గురువారం జగిత్యాల పట్టణం లో తిరంగా యాత్ర నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పహల్గాం ఉగ్రదాడికి ప్రతిగా పాక్ఉగ్రవాదులను మట్టుబెట్టేందుకు భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సిందూరాన్ని విజయవంతం కావడం, భారత్ తో కాల్పుల విరమణకు పాక్ దిగిరావడంతో దేశవ్యాప్తంగా ప్రజలు తిరంగా యాత్ర నిర్వహిస్తున్నారు అని అన్నారు . జాతీయ పతాకాలు ప్రదర్శిస్తూ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ఏ సి ఎస్ రాజు, పుప్పాల సత్యనారాయణ, చిట్ల గంగాధర్, సింగం గంగాధర్,అక్కినపెల్లి కాశీనాథం, మాజీ కౌన్సిలర్ గాజుల నగేష్, జనార్ధన్ రెడ్డి, బొయినీ పద్మాకర్, వేముల పోచమల్లు, మ్యానా సుధాకర్, నారెందుల శ్రీనివాస్, గండ్ర ప్రవీణ్ రావు, చంద సుగుణకర్ రావు, బండి సత్యనారాయన, రాజేందర్, ఎడమల వెంకట్ రెడ్డి, ప్రభాకర్ రావు, రాజేశ్వర్ రావు, వేముల దేవరజం, కొత్తకొండ బాలన్న, కొండ్రు శ్రీనివాస్, వీరన్న, రామచంద్రం , గంగాధర్ , సంపత్ రావు, బొంధుకురీ శ్రీనివాస్, చంద్రశేఖర్, తునికి అంజన్న, పెండం గంగాధర్, మాజీ సర్పంచ్ కరుణాకర్, జిల్లా కోశాధికారి మమిడల రాములు, వేముల దెవరజం, చీటీ శేఖర్ రావు, చెన్న రత్నాకర్, అంజన్న, పరందం, విఠల్, గదసు భుమన్న , రాపర్తి రవి, గంగాధర్, సిరిపురం గంగారాం, తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాల వార్త



## 2025-26 విద్యా సంవత్సరానికి కార్పొరేట్ కళాశాలలో చేరడానికి దరఖాస్తుల ఆహ్వానం

జగిత్యాల టౌన్, ప్రభాత వార్త:

ఎస్సి,ఎస్టి,బీసీ,ఈ బీసీ డిసబ్లేడ్, మైనారిటీ విద్యార్థులు కార్పొరేట్ కాలేజీలల్లో అడ్మిషన్లకై ఆన్లైన్ లో ధరఖాస్తులు స్వీకరించబడుతున్నాయని జగిత్యాల జిల్లా షెడ్యూల్డ్ కులాల అధికారి రాజకుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు .ఆసక్తిగల విద్యార్థులు మార్చి 2025 వ సం. లో 10 వ తరగతి లో 7.0 జి.పి. ఎ ఆ పై గ్రేడ్ పొందిన, 400 మార్కులు పైన వచ్చిన విద్యార్థులు మాత్రమే అర్హులని, ప్రభుత్వ సంక్షేమ వసతి గృహములు,ఆశ్రమ పాఠశాలలు, కస్తూరిబా పాఠశాలలు, ప్రభుత్వ మున్సిపల్, జిల్లా పరిషత్ మరియు ఏయిడెడ్ పాఠశాలలో చదివిన విద్యార్థులు (డే స్కాలర్, ప్రభుత్వ సంక్షేమ రెసిడెన్షియల్ స్కూల్స్, జవహర్ నవోదయ విద్యాలయాలు, విద్యార్థులు బెస్ట్ అవైలబుల్ పథకము క్రింద చదివిన విద్యార్థులు ధరఖస్తులు చేసుకోవచ్చునని సంబంధించిన అధికారి వెల్లడించారు.

## నిరుపేద కుటుంబానికి దుబాయ్ వారధి ఆర్థిక సహాయం

రాయికల్ ప్రభాతవార్త:



రాయికల్ మండల్ రామాజీపేట్ గ్రామంలో గుర్రం వెంకట నరసయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిగా ఆ విషయాన్ని తెలుసుకొని దుబాయ్ వారధి సంఘం 18500 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. వారి కుటుంబ సభ్యులు దుబాయ్ వారధి సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు దశమందు వెంకటేశ్వర్లు వాసరి రవి మాజీ ఉప సర్పంచ్ ఆర్మూరి నరేందర్ దుబాయ్ వారధి సభ్యులు పల్లికొండ రాజు, గోపి, నరేష్, దుబాయ్ వారధి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జాదవ్ గోకుల్ కు పదోన్నతి శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల బ్యూరో, ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా ఆర్మ్ రిజర్వ్ విభాగం లో హెడ్ కానిస్టేబుల్స్ గా విధులు నిర్వహించి అసిస్టెంట్ రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్ (టిఆర్ఎస్ ఐ)గా పదోన్నతి పొందిన జాదవ్ గోకుల్ జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ ఏ ఆర్ ఎస్ ఐ పదోన్నతి స్టార్ చిహ్నాన్ని అలంకరించి పదోన్నతి శుభాకాంక్షలు తెలియజేశారు. పెరిగిన బాధ్యతను క్రమశిక్షణాయుతంగా నిర్వహిస్తూ ప్రజలలో పోలీస్ శాఖ పట్ల నమ్మకాన్ని, గౌరవాన్ని పెంచే విధంగా విధులు నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి భీమ్ రావు , రిజర్వు సబ్ ఇన్స్పెక్టర్ రమేష్ పాల్గొన్నారు.

## ప్రైవేట్ రంగంలో ఉద్యోగ అవకాశాలు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లాలోని నిరుద్యోగ యువతి, యువకులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు కల్పించుటకు జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారిని ఇంటర్వ్యూలకు ఆహ్వానిస్తున్నారు.తేదీ 17.05.2025 నాడు జిల్లా ఉపాధి కల్పన కార్యాలయంలో ఇంటర్వ్యూ లు నిర్వహించడం జరుగుతుందని ఆసక్తి గల అభ్యర్థులు ఇంటర్వ్యూలకు హాజరుకావాలని జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారిని సత్తమ్మ తెలిపారు.

# కన్నుల పండుగగా వేంకటేశ్వర స్వామి రథోత్సవం

మెట్ పల్లి,ప్రభాతవార్త:






భక్తులు కోరుకున్న కోరికలు తీర్చే పేరుగ్నాచిన కొండస్వామి జాతర ఉత్సవాల్లో భాగంగా బుధవారం అర్ధరాత్రి కన్నుల పండుగగా, అంగరంగ వైభవంగా శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి రథోత్సవం నిర్వహించారు.మండలంలోని జగ్గాసాగర్ గ్రామ శివారులోని కొండస్వామి ఆలయంలో జరుగుతున్న ఉత్సవాల్లో భాగంగా చివరి రోజు గురువారం చక్రతీర్థం, నాగవెల్లి, పుష్పయాగం,ఏకాంతసేవ తదితర కార్యక్రమాలు పురోహితులు వేదమంత్రో చ్చారణ లతో నిర్వహించారు.అర్ధరాత్రి జరిగిన రథోత్సవం,జాతర ఉత్సవానికి వచ్చిన భక్తులకు చల్లని త్రాగునీటి సౌకర్యాన్ని గ్రామానికి చెందిన సిబివై యూత్ సభ్యులు ఏర్పాటు చేసారు.ఈసందర్భంగా మండలంలోని చుట్టుపక్కల గ్రామాల్లోని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి, ఏర్పాటు చేసిన రథోత్సవం కార్యంలో పాల్గొన్నారు.జాతర ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా మెటుపల్లి ఎస్ ఐ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు, నాయకులు,శ్రీమన్నారాయణ దీక్షాస్వాములు, గ్రామాభివృద్ధి,ఆలయాభివృద్ధి కమిటీ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## గుండె పోటుతో రైతు మృతి

గొల్లపల్లి, ప్రభాతవార్త:



వర్షం పడుతుండటంతో ధాన్యం తడవకుండా ఉండేందుకు ధాన్యంపై కవర్ కప్పటానికి వెళ్ళి ఇంటికి తిరిగి వస్తుండగా రైతు గుండె పోటుతో మృతి చెందిన ఘటన గొల్లపల్లి మండలంలోని ఇబ్రాజపల్లి లో చోటు చేసుకుంది.కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం ఇబ్రాజ్ పల్లి గ్రామానికి చెందిన చిర్ర లింగయ్య(50) మంగళవారం రాత్రి వర్షం కురుస్తుండటంతో ధాన్యం కొనుగోలు కేంద్రం లో ఉన్న ధాన్యం తడవకుండా ఉండేందుకు ధాన్యంపై తాటి పత్రి కవర్ కప్పటానికి అతని తమ్ముడు తో కలిసి ఆటోలో వెళ్ళి కవర్ కప్పారు.గుండెలో నొప్పి వస్తుందని అనటంతో సాధారణ నొప్పిగా బావించి తిరిగి ఇంటికి వస్తుండగ కేక వేసి వాలిపోయాడు.వెంటనే ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందాడని డాక్టర్లు తెలిపారు.

## పలు కుటుంబాలను పరామర్శ

భీమారం, ప్రభాతవార్త:



భీమారం మండల కేంద్రంలో కస్తూరి రాజేశ్వర్ కు మోకాళ్ళ శస్త్ర చికిత్స, గుండేటి శంకర్ కు ప్రమాదవశాత్తు ఆక్సిడెంట్ లో గాయపడగ, లింగాల వనిత అనారోగ్యంతో వెంకట్రావుపేట గ్రామానికి చెందిన గ్రామ శాఖ అధ్యక్షుడు కొత్తపల్లి అజయ్ వాళ్ళ మామ అనారోగ్యంతో మరణించారు. కాగా వారి కుటుంబాలను స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి గల్ఫ్ కాంగ్రెస్ అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి పరామర్శించి బాగోగులు తెలుసుకున్నారు. ఆయన వెంట ప్యాక్స్ చైర్మన్ కానుగంటి శ్రీనివాస్, మేడిపల్లి మండల మాజీ ఎంపీపీ మకిలి ఇజ్రాయిల్, బిసి సెల్ అధ్యక్షులు ముంజ కిసాన్ గౌడ్, మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండి సయ్యద్, అధికార ప్రతినిధి ఏనుగంటి హరీష్, సోషల్ మీడియా ఇన్చార్జ్ భూరం అరుణ్, బొమ్మెన ప్రశాంత్, చెక్కపెల్లి శంకర్, సుధీర్, బక్కురి నరేష్ తదిరులున్నారు.

## శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ పదవ వార్షికోత్సవ వేడుకలు

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :



కోరుట్ల మండలంలోని కల్లూరు గ్రామంలోని శ్రీ అభయాంజనేయ స్వామి వారి ఆలయ పదవ వార్షికోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేక అర్చనలు చేపట్టారు. ఈ వేడుకల్లో పాల్గొన్న భక్తులకు ప్రధాన అర్చకులు నారంభట్ల భరద్వాజ పంతులు తీర్థ ప్రసాద వితరణ చేపట్టారు. అనంతరం మహా అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. ఈ వేడుకలు గ్రామానికి చెందిన గంగ్ర కేశవరావు దంపతులు ఆధ్వర్యంలో జరిగింది. ఈ ఆలయ వార్షికోత్సవంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి నవీన్ కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ వనతడుపుల అంజయ్య, గ్రామ డాక్టర్ రఘు, రుద్ర శ్రీనివాస్, యాదగిరి బాబు, గ్రామపుర ప్రముఖులు, అన్ని సంఘాల కుల పెద్దలు, యువకులు కోటగిరి రామ్, శేఖర్, మల్లయ్య, కిషన్, మాజీ ఉపసర్పంచ్ రాకేష్ కోటగిరి భూమయ్య కిషన్, నల్ల మధు, శ్రీజ, శైలజ, జగన్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ప్రమాద బీమా చెక్కు అందజేత

కోరుట్ల, ప్రభాతవార్త :

గాయత్రి బ్యాంకులో ఖాతాదారులైన శివరాత్రి సాగర్ ప్రమాదవ శాత్తు మరణించాడు. మృతుడికి ది గాయత్రి కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకులో గాయత్రి నిర్భయ సేవింగ్ ఖాతా పై గల ప్రమాద భీమా సౌకర్యం ఉండగా, అతని తల్లి అయిన శివరాత్రి లక్ష్మి కి రూ. 1లక్ష చెక్కును కోరుట్ల ఇంచార్జ్ తహసీల్దార్ ఎండీ ఫారూక్, బ్రాంచి మేనేజర్ పి.రోహిత్ ల చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా కోరుట్ల ఇంచార్జ్ తహశీల్దార్ ఎండీ ఫారూక్ మాట్లాడుతూ ఖాతాదారులకు కనీస డిపాజిట్ ల తోనే ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తూ పేద, మధ్య తరగతి వినియోగదారులకు ప్రమాద భీమా కల్పిస్తూ వారికి అండగా ఉంటుందని హర్షం వ్యక్తం చేశారు. ఎటిఎం లలో నగదు అన్ని వేళల అందుబాటులో ఉంచడం ద్వారా కోరుట్ల, పరిసర ప్రాంత ప్రజల నగదు అవసరాలను తీరుస్తుందని, ఇప్పుడు బ్యాంకింగ్ కరెస్పాండెంట్ నియమించి బ్యాంకింగ్ సేవలను అందించడం ద్వారా కోరుట్ల పరిసర గ్రామ ప్రజలకు మరింత చేరువయ్యారని అన్నారు. అనంతరం బ్రాంచి మేనేజర్ పి. రోహిత్ మాట్లాడుతూ తక్కువ వడ్డీకే బంగారు ఆభరణాలపై గ్రాముకు అత్యధికంగా రూ 5700/ తో రుణాలను అందిస్తున్నామని, కోరుట్ల పరిసర గ్రామాలలో 22 బ్యాంకింగ్ కరస్పాండెంట్ లను నియమించామని తద్వారా పెన్షనర్లు, ఇతర ఖాతాదారులు ఇట్టి బ్యాంకింగ్ కరెస్పాండెంట్ వద్ద బ్యాంకు లావాదేవీలను నిర్వహించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.



మెట్‌పల్లి వార్త



## అంటూ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు

-మున్సిపల్ కమిషనర్ టి మోహన్

మెట్ పల్లి టౌన్ ప్రభాతవార్త:



రాబోయే వర్షాకాలం దృశ్య ముందస్తుగామెయిన్ డ్రైనేజ్ పూడికతీత పనులను చేపడుతూ ఉన్నామని కమిషనర్ మోహన్ గురువారం అన్నారు అనంతరం అయన మాట్లాడుతూ రాబోయే వర్షాకాలం దృశ్య చిన్న కాల్వల నుండి వచ్చే మురికి నీరు మెయిన్ డ్రైనేజ్ లో కలుస్తున్నందున ముందస్తుగా జెసిబి ద్వారా మెయిన్ డ్రైనేజ్ పూడికతీత పనులు చేపట్టడం జరుగుతుందని మరియు ట్రాక్టర్ల ద్వారా వెంటనే చెత్తను లిఫ్ట్ చేయించడం జరుగుతుందని తెలిపారు ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఇంటి నుంచి వెలువడే చెత్తను మురికి కాలువలో వేయకుండా ఆటోలకు అందివ్వాలని తెలిపారు ప్రజలు సహకరిస్తేనే మెట్పల్లి పట్టణం పరిశుభ్రంగా ఉంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్, నిజాం, అశోక్, నరేష్, పాల్గొన్నారు

## యాదవ సంఘం ఆధ్వర్యంలో మండల పూజ, హోమం,స్వామి వారి కళ్యాణం

మల్లాపూర్ ప్రభాతవార్త:



మల్లాపూర్ మండలంలోని రాఘవపేట గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ మల్లన్న ఆలయంలో విగ్రహ ప్రతిష్టాపన జరిగి నలబై ఒక్క రోజులు పూర్తయిన సందర్భంగా నేడు శ్రీ కృష్ణ యాదవ సంఘము ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు అల్వాల ఆత్మరాం శర్మ గారి మరియు వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య అంకురారోపన,ఆకాండ దీపారాధన, స్వస్తిహి పుణ్యమా వాచనం, వాస్తు,మాతృక,నవగ్రహ,అష్ట దిక్పాలక,పంచ లోకపాలక,సర్వతోభద్ర మండల మరియు గణపతి, రుద్ర హోమం మరియు అభిషేకం అనంతరం స్వామి వారి కళ్యాణం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు బైరి రాకేష్ యాదవ్ మహేశ్వరీ దంపతులు, ఉపాధ్యక్షుడు తాలూకా మల్లయ్య లక్ష్మీ దంపతులు, కోశాధికారి బైరి రవికుమార్ యాదవ్ మమత దంపతులు సంఘ సభ్యులు పెద్దలు, బక్కన్న,రాజేశం,రాజేందర్,దేవన్న,మల్లేష్ లతో పాటు యాదవ సంఘ సభ్యులు వేద పండితులు సాయి రామ క్రిష్ణ శర్మ,సంతోష్ శర్మ,నారాయణ శర్మ లు పాల్గొన్నారు.

## అధునాతన వ్యవసాయ సాంకేతిక విధానాలతో అధిక దిగుబడి

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*

వ్యవసాయ సాంకేతిక విధానాలతో రైతులు అధిక దిగుబడి పొందవచ్చునని వ్యవసాయ శాస్త్రవేత్తలు కనకదుర్గ, సతీష్ అన్నారు. గురువారము గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విద్యాలయం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అన్నదాతలపై అవగాహన సదస్సు నిర్వహించారు. నిర్విరామంగా రైతుల ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమం కొనసాగుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు మాట్లాడుతూ అధిక దిగుబడులకు చేపట్టాల్సిన అధునాతన సాంకేతిక విధానాలపై వివరించారు. వీటితో



పాటు వరిలో వివిధ రకాల నూతన వంగడాలు, కూరగాయల సాగు, పంటల్లో చీడ పీడలు నివారణ చర్యలు వివరించారు. రైతులు తమ తమ సందేహాలు అవగాహన సదస్సు ద్వారా నివృత్తి చేసుకున్నారు. కార్యక్రమంలో కొత్తపల్లి పిఎసిఎస్ చైర్మన్ భూపతి సురేందర్ మండల వ్యవసాయ అధికారి సోలావుద్దీన్, ఉద్యాన అధికారి లోకేష్. మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు అంజిరెడ్డి డైరెక్టర్లు అజాం రాజారాంలతోపాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికుల రక్షణ భద్రత అందరి బాధ్యత

*సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త*

గ్రామాల్లో పరిశుభ్రత నెలకొల్పడానికి రేయింబవళ్ళు శ్రమిస్తున్న పారిశుధ్య కార్మికుల రక్షణ, భద్రత, గౌరవం కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని డీఆర్డీఓ శేషాద్రి పేర్కొన్నారు. యూనిసెఫ్ స్వచభారత్ సమన్వయంతో పారిశుధ్య కార్మికుల రక్షణ, భద్రత, గౌరవం అంశంపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో జిల్లాలోని ఆయా మండలాల ఎంపీఓలు, పంచాయతీ కార్యదర్శులకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు . ఈ సందర్భంగా డీఆర్డీఓ శేషాద్రి గ్రామాల్లో చెత్త నిర్వహణ, సేంద్రీయ ఎరువు తయారీ, తదితర అంశాలపై పనిచేస్తున్న పారిశుధ్య కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఉద్ఘాటించారు. పారిశుధ్య కార్మికులకు పరిశుభ్రమైన, ఆహ్లాదకరమైన, ఇష్టమైన రీతిలో పని చేసేందుకు సరైన వాతావరణం ఏర్పాటు చేయాలని యూనిసెఫ్ శిక్షకుడు ఫణీంద్ర తెలిపారు.పారిశుధ్య కార్మికులకు బీమా సౌకర్యం కల్పించాలని, తరచుగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని, రక్షణ కవచాలు ఇచ్చి వాడేలా అవగాహన కల్పించాలని సూచించారు. దీంతో కార్మికుల, వారి కుటుంబ



సభ్యుల భద్రతకు చేయూత ఇస్తుందని యూనిసెఫ్ సమన్వయకర్త కిషన్ స్వామి తెలిపారు. ప్రతి ఇంటి స్థాయిలో తడి, పొడి చెత్త వేరు, కంపోస్ట్ షెడ్ల వినియోగం, ఎరువు తయారీ, చెత్త నుంచి సంపద తయారీ తదితర అంశాలపై స్వచ్ఛభారత్ శిక్షకుడు రమేష్ పేర్కొన్నారు.అనంతరం ఉత్తమ సేవలు అందిస్తున్న జిల్లాలోని పలువురు పారిశుధ్య కార్మికులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీఎల్పీఓ నరేష్, ఎంపీఓలు, పంచాయతీ కార్యదర్శులు, కార్మికులు, ఎస్బీఎం కన్సల్టెంట్ ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు.

## పేదింటి ఆడబిడ్డకు కళ్యాణ వరం

*.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.*

.పేదింటి ఆడబిడ్డకు ప్రభుత్వం తరఫున అందించే చిరుకానుక కళ్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ అని జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెలుముల స్వరూప తిరుపతిరెడ్డి తంగళ్ళపల్లి మండల కేంద్రంలో అన్నారు.మండల కేంద్రంలోని మార్కండేయ దేవస్థానంలో కళ్యాణ లక్ష్మి , షాది ముబారక్ చెక్కులను మండలంలోని వివిధ గ్రామాల లబ్ధిదారులకు తాసిల్దార్ జయంత్ కుమార్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రంథాలయ సంస్థల చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, ఏఎంసీ చైర్ పర్సన్ వెలుముల స్వరూప తిరుపతిరెడ్డి, వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం గౌడ్,ఆర్డీవో వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్ కుమార్ హాజరై లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. మండల వ్యాప్తంగా 96 చెక్కులకు గాను96 లక్షల11 వేల136 రూపాయల చెక్కులను పంపిణీ చేయడం జరిగిందని పేర్కొన్నారు.దీని ద్వారా ఆడపిల్ల తండ్రికి ఆర్థిక భారం తగ్గుతుందని



వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి బడుగు, బలహీన వర్గాల ప్రజలకు ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు పరుస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినటువంటి హామీలను అమలుపరుస్తూ ప్రజాపాలనలో ముందుకు సాగుతుందని తెలిపారు. ఈ చెక్కులను ప్రభుత్వం నుండి వచ్చే విధంగా కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి కి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగమ్ గౌడ్,ఏఎంసీ డైరెక్టర్లు, మండల కాంగ్రెస్ నాయకులు,ఆర్ ఐ దినేష్, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు..

## సార్వత్రిక సమ్మెకు సిద్ధం కండి

*ఆత్మకూరు(ఎం) మే 15 ప్రభాతవార్త:*

కనీస వేతనాలు ఉద్యోగ భద్రత పిఎఫ్ ఈఎస్ఐ తదితర సౌకర్యాలు కల్పించాలని నాలుగు లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఈనెల 20వ తేదీన నిర్వహించే సార్వత్రిక సమ్మెకు కార్మికులు సిద్ధం కావాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు తుమ్మలగూడెం యాదయ్య పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని కూరెళ్ల గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పని ప్రదేశము దగ్గరికి వెళ్లి ఆయన కూలీల సమస్యలను అడిగి తెలుసుకొని సార్వత్రిక సమ్మెకు సంబంధించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2014లో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం పారిశ్రామిక రంగంలో, వ్యవసాయ రంగంలో తిరోగమన సంస్కరణలు, విధానాలు అమలు చేసేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. బిజెపి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటినుండి జాతీయ గ్రామీణ ఉపాధి హామీని ఎత్తివేయాలని కుట్రలను చేస్తూ అనేక కొత్త కొత్త జీవోలను తెస్తూ కార్మికుల బతుకులతో చెలగాటం ఆడుతున్నారని ధ్వజమెత్తారు. ప్రతి బడ్జెట్లో ఉపాధి హామీకి నిధులు తగ్గించడం ఎట్లా కరెక్ట్ అని ప్రశ్నించారు. రాష్ట్రంలో 1.10 కోట్ల మందికి పైగా ఉపాధి హామీ కూలీలు ఉంటే అందులో 54.85 లక్షల మంది ఉపాధి హామీలో పని చేస్తున్నారని వారికి ఈ సంవత్సరము 12 కోట్ల పని దినాలు అవసరం ఉంటే కేంద్ర ప్రభుత్వము కేవలము 6.5 కోట్ల పని దినాలను మాత్రమే అనుమతించిందని అన్నారు. పెద్ద ఎత్తున కూలీల సంఖ్య పెరిగి పని దినాల డిమాండ్ పెరిగిన పరిస్థితులలో పని దినాలు పెంచేది పోయి ఎట్లా తగ్గిస్తారని ప్రశ్నించారు. ఇప్పటికైనా బీజేపీ ప్రభుత్వం ఉపాధి హామీకి 2.5 లక్షల కోట్ల నిధులు కేటాయించాలని, సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కల్పించాలని, రోజుకు కనీస వేతనం రూ. 600 ఇవ్వాలని, ఆధారిత చెల్లింపును నిలిపి వేయాలని, పట్టణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పనులను ప్రారంభించాలని, ప్రమాద బీమా సౌకర్యము 10 లక్షలు ఇవ్వాలని, పని ప్రదేశంలో మౌలిక వసతులు కల్పించాలనే డిమాండ్ తో నిర్వహిస్తున్న గ్రామీణ బంద్, సమ్మెను పెద్ద ఎత్తున అన్ని వర్గాల ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వృత్తి సంఘం మండల కన్వీనర్ వేముల బిక్షం, మండల కమిటీ సభ్యులు మరిపెల్లి మల్లయ్య, తుమ్మలగూడెం గీత, ఉప్పల పద్మ, ఉప్పల ఉపేంద్ర, కొమ్ము అందాలు, ఐలమ్మ, ఉప్పుల రాములమ్మ, ఉప్పల్ వెంకటయ్య, బోయిని రవి, హనుమంతుల మల్లమ్మ, ఎండి మహబూబ్, గడ్డం అండాలు, నార్కపల్లి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



సిరిసిల్ల వార్త



## చికిత్స పొందుతూ రోడ్డు ప్రమాద వ్యక్తి మృతి

*గంభీరావుపేట: ప్రభాతవార్త:*

గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామ శివారులో బుధవారం ధాన్యపు కుప్పలకు ఢీకొన్న సంఘటనలో తీవ్ర గాయాలై చికిత్స పొందుతూ బాలసంత శేఖర్ అర్ధరాత్రి మృతి చెందాడు. మండల పరిధిలోని మల్లారెడ్డిపేట గ్రామానికి చెందిన అఖిల్, శేఖర్ ద్విచక్ర వాహనంపై లింగన్నపేటకు వచ్చి తిరిగి గ్రామానికి వెళ్లే క్రమంలో రోడ్డుపై నిలువచేసిన ధాన్యపు కుప్పలకు ఢీకొట్టారు. అఖిల్ అక్కడికక్కడే మృతిచెందగా, తీవ్ర గాయాలైన శేఖర్ ను చికిత్స నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందాడు. బాధిత కుటుంబాల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై ప్రేమానందం తెలిపారు

## పిహెచ్‌సి లో ముందస్తు క్షయ నిర్ధారణ పరీక్షలు

*బోయినిపల్లి, ప్రభాత వార్త:*

బోయినిపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం డాక్టర్ ఆర్. కార్తీక్ ఆధ్వర్యంలో క్షయ వ్యాధిగ్రస్తుల కుటుంబ సభ్యులకు ముందస్తు క్షయ వ్యాధి పరీక్షలు నిర్వహించారు. కుటుంబ సభ్యులు క్షయ వ్యాధిగ్రస్తులతో సహజీవనం చేస్తారు కాబట్టి వారికి ఈ పరీక్ష ఎంతగానో ఉపయోగపడుతుందని డాక్టర్ కార్తీక్ తెలిపారు. ఈ పరీక్ష ద్వారా ముందస్తుగానే క్షయవ్యాధి నివారణ జరుగుతుందని, పాజిటివ్ వచ్చిన వారికి ఉచితంగా మూడు నెలల పాటు టీబి ప్రివెంటివ్ థెరపీ మందులు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ పరీక్షలు టీబి వ్యాధిగ్రస్తులతో ఉన్నవాళ్లు రెండు వారాల కు మించి దగ్గు, బరువు తగ్గడం, రాత్రులలో జ్వరం రావడం వంటి లక్షణాలు ఉన్నవారు ఈ పరీక్ష చేయించుకొని క్షయ వ్యాధి నుంచి విముక్తి కావచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో ల్యాబ్ టెక్నీషియన్ మహమ్మద్ అజీజ్, టీబి పర్యవేక్షకులు సూపర్‌వైజర్ శశి కుమార్, హేమలత, అశోక్, గంగాధర్, ఆశ కార్యకర్తలు మంజుల, హిమబిందు, లత, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులపై అధికారుల సమీక్ష

*ఆత్మకూరు(ఎం) మే 15 ప్రభాతవార్త :*

ఉపాధి హామీ పథకం కింద మండలంలోని అన్ని గ్రామాల్లో కూలీలకు పనులు కల్పించాలని ఎంపీడీవో జె రాములు నాయక్ సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్లతో గురువారం ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో జరుగుతున్న పనుల గురించి సమీక్షి ంచిన ఆయన వచ్చే వారం చేపట్టబోయే పనుల గురించి సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. ఈ నేపథ్యంలో పనులు కోరిన ప్రతి కుటుంబానికి వందరోజుల పనిని కల్పించాలని ఆదేశించారు. పని దినాలను పంచాయతీల వారీగా విభజించి ప్రతి ఫీల్డ్ అసిస్టెంట్‌కు టార్గెట్‌లను నిర్దేశించినట్లు పేర్కొన్నారు. టార్గెట్ ప్రకారం పనుల డిమాండ్లు పెట్టి ప్రతి గ్రామంలో కూలీలకు విధిగా పనులు కల్పించాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన కొలతల ప్రకారం పనులు చేయించి డబ్బులు వచ్చేలా చూడాలని తెలిపారు. ఏప్రిల్, మేలో ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకొని మండుటెండలో కాకుండా ఉదయం, సాయంత్రం వేళల్లో మాత్రమే కూలీలతో పనులు చేయించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఏపీవో బొడిగ రమేష్, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## కరసేవకునికి నివాళులర్పించిన గూడూరు

*బీబీనగర్ మే 15 ప్రభాతవార్త:*

మండలంలోని లక్ష్మీ దేవి గూడెం గ్రామానికి చెందిన బిజెపి సీనియర్ నాయకుడు, బూతు అధ్యక్షుడు, బాబ్రీ మసీద్ కూల్చివేతలో కరసేవకుడిగా క్రియాశీలకంగా పని చేసిన మిర్యాల లక్ష్మయ్య అనారోగ్యంతో బుధవారం రాత్రి మృతి చెందారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గూడూరు నారాయణరెడ్డి గురువారం మిర్యాల లక్ష్మయ్య మృదేహానికి నివాళులర్పించారు. ఆయన కుటుంబాన్ని పరామర్శించి పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ ఇంజమూరి ప్రభాకర్, మండల పార్టీ అధ్యక్షుడు భువనగిరి సదానందం గౌడ్, వగౌడ్, నరసింహ్మా తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ బిల్లా రంగాల స్థాయి దాటిపోయారు

## మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:
బిల్లా రంగా అని బిఆర్ఎస్ పార్టీ నేతలను సంబోధించడం ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సీఎం పదవి స్థాయిని తగ్గించారనీ మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ తెలిపారు.కరీంనగర్ లోని గురువారం ప్రెస్ మీట్ నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూరాజకీయ పార్టీల నాయకత్వం అనేది వాటి అంతర్గత వ్యవహారమని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో మంత్రి వర్గ విస్తరణ చేస్తే, తన ముఖ్యమంత్రి పదవికి ఎసరు వస్తుందని బయపడుతున్నారనీ ఆరోపించారు.రేవంత్ బిల్లా రంగాల స్థాయి ఎపుడో దాటి పోయారన్నారు.చార్లెస్ శోభరాజ్ ను మించిపోయారని,పాలన చేత కాక పనికి రాని మాటలు మాట్లాడుతున్నారనీ కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు.అంబెద్కర్ ను ఓడించి జగ్జీవన్ రామ్ ను అవమానించిన పార్టీ కాంగ్రెస్ పార్టీ,మాకు నీతులు చెప్పే అర్హత ఉందా అని ప్రశ్నించారు.దళితులకు రెండు సార్లు డిప్యూటీ సీఎం పదవి ఇచ్చిన ఘనత బీఆర్ఎస్ పార్టీ దేనన్నారు.రేవంత్ కు దళితుల ప్రేమ ఉంటె ఓ దళితుణ్ణి సీఎం చేయండన్నారు.బీఆర్ఎస్ ఎప్పుడేమి చేయాలో కూడా రేవంత్ రెడ్డి చెబితే మేము ఎందుకు అని అన్నారు.బీఆర్ఎస్ పార్టీ అంతర్గత వ్యవహారాల్లో జోక్యం తగ్గించి పాలన మీద ద్రుష్టి పెట్టు రేవంత్ అని ఎద్దేవా చేశారు.సీఎం పదవి లో ఉంటూ వేరే వాళ్ళను సీఎం అనే స్థాయికి రేవంత్ వెళ్లాడంటే ఆయన మతి భ్రమించింది అనుకోక తప్పదన్నారు.ముందు కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల దళిత డిక్లరేషన్ అమలు గురించి రేవంత్ ఆలోచించాలన్నారు.ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ నాయకుడు రఘువీర్ సింగ్, గుంజపడుగు హరిప్రసాద్, మైకేల్ శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు



## రైతులు పచ్చి రొట్టె ఎరువు పంటలను సాగు చేసి భూసారాన్ని పెంచుకోవాలి

### -- జమ్మికుంట మండల వ్యవసాయ అధికారి ఖాదర్ హుస్సేన్

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:
జమ్మికుంట మండల పరిధిలోని నీటి సదుపాయం గల రైతులు జీలుగా, జనుము, పెసర, మినుము వంటి పచ్చి రొట్టె ఎరువు పంటలను సాగు చేసి పూత దశలో భూమిలో కలియదున్నడం ద్వారా నేల భూసారాన్ని పెంపొందించుకోవచ్చునని జమ్మికుంట మండల వ్యవసాయ అధికారి ఖాదర్ హుస్సేన్ అన్నారు. కేవలం జీలుగు విత్తనాలు కోసం మాత్రమే వేచి చూడకుండా తమ వద్ద అందుబాటులో ఉన్నా, మార్కెట్ లో దొరికే పెసర, మినుము విత్తనాలను కూడా భూమిలో చల్లి పూత దశ కన్న ముందుగా కలియదున్నడం ద్వారా రైతులు భూసారాన్ని పెంపొందించుకోవచ్చని, దీని



ద్వారా భూమిలో సేంద్రీయ పదార్థం పెరిగి ఫాస్ఫరస్ ఎరువుల వినియోగాన్ని తగ్గించవచ్చునని అన్నారు. భూమికి మేలు చేసే సూక్ష్మజీవులు వృద్ధి చెందుతాయని తెలిపారు. పచ్చిరొట్టే ఎరువులను వేసుకోవడం వీలుపడని రైతులు వరి కొయ్యకాళ్ళను కాల్చకుండా కెవికె జమ్మికుంట వారి దగ్గర అందుబాటులో ఉన్న ప్యాడి మల్చర్ ను మీ యొక్క ట్రాక్టర్ కి అమర్చుకొని కొయ్యకాళ్ళను భూమి లో కలియదున్నడం వల్ల కూడా భూమికి సత్తువ చేకూర్చడం అవుతుందని వాతవరణ కాలుష్యం అవ్వదని తెలిపారు. ప్యాడి మల్చర్ కొరకు రైతులు కెవికె వారిని సంప్రదించాలని సూచించారు.

## సిఓఇ బాలురను క్యాంపస్ నుండి తరలిస్తే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపడుతాం

### -- టిజిపిఏ రాష్ట్ర కమిటి డిమాండ్

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:
2006 సంవత్సరంలో కాంగ్రెస్ ప్రభుత్వం అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ప్రగతిశీల గురుకుల విద్యాలయాలు మూడింటిని ఏర్పాటు చేయగా ఆంధ్రప్రదేశ్ కు రెండు వైజాగ్, కడప ఉత్తర తెలంగాణలో కరీంనగర్ జిల్లాలోని తిమ్మాపూర్ మండలం అలుగునూర్ లో సిఓఇ బాల, బాలికలకు కేటాయించగా నాటి నుండి నేటి వరకు కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా సిఓఇ విద్యాలయం విద్యార్థులు నీట్, ఎంసెట్, ఐఐటి, ఎన్ఐటి లా లోనే కాకుండా అన్ని రంగాలలో ఉన్నతంగా తీర్చిదిద్దిన ఘనత అలుగునూర్ సిఓఇ విద్యా సంస్థలదని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు అంబాల ప్రభాకర్ (ప్రభు) మాట్లాడుతూ అత్యుత్తమ ఫలితాలు సాధించిన సిఓఇ అల్గునూరు లో చదువుతున్న బాలురను వేరు వేరు జనరల్ గురుకులాలకు పంపించే కుట్రను తీవ్రంగా ఖండించారు. అట్టి నిర్ణయాన్ని గురుకులాల కార్యదర్శి అలుగు వర్షిని వెంటనే వెనక్కి తీసుకొని అలుగునూర్ గురుకులాన్ని విద్యార్థిని, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లే దిశగా తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ టిజిపిఏ బుధవారం కరీంనగర్ కలెక్టర్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. అలుగునూర్ సిఓఇ ప్రిన్సిపల్ శ్రీనివాస్ రెడ్డి తో గురువారం సమావేశం అయి నాటి నుండి నేటి వరకు బాల, బాలికలు ఒకే క్యాంపస్ లో ఉన్నత విద్యలను అభ్యసించే విధంగానే చర్యలు చేపట్టాలని వినతి పత్రం అందజేశారు. బాలురను యధాతథంగా ఉంచాలని, లేనిచో టిజిపిఏ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిజిపిఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుడిసె పవన్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు, రాష్ట్ర నిజ నిర్ధారణ కమిటి కన్వీనర్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జీ దార మధు, రాష్ట్ర విజ్ఞం ఫండ్ వింగ్ కన్వీనర్ కన్నూరి శ్రీశైలం, సిరిసిల్ల జిల్లా ఇంచార్జి నగునూరి చందు, పేరెంట్స్ కాశిపేట శ్రీకాంత్, సంపత్, శేఖర్, పాఠశాల కళాశాల సిఓఇ, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## అందాల పోటీలపై ఉన్న శ్రద్ధ.... అన్నదాత పై లేదా...??

### -- అకాల వర్షాలతో అన్నదాత అతలాకుతలం

### -- ధాన్యం కోనుగోళ్లు వేగవంతం చేసి రైతన్నలను ఆదుకోవాలి

### -- చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవి శంకర్

బోయినిపల్లి, ప్రభాత వార్త:
రాష్ట్రంలో అకాల వర్షం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్న రైతులు



తమ పంట అమ్ముకోవడానికి కొనుగోలు కేంద్రాల్లో పడిగాపులు కాస్తున్నా పట్టించుకోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందాల పోటీలపై ఉన్న శ్రద్ధ, అన్నదాత లపై లేదని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవి శంకర్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించారు. గురువారం బోయినిపల్లి ఫాక్స్ సెంటర్ పరిధి లోని తడగొండ వద్ద కొనుగోలు కేంద్రాలు అకాల వర్షానికి తడిసి పోగా స్థానిక బిఆర్ఎస్ నాయకులతో కలసి ధాన్యం కేంద్రాలను సుంకె రవి శంకర్ పరిశీలించారు. ఐకెపి సెంటర్ కు 15 రోజుల కింద వడ్లు తీసుకువచ్చినా కాంటా వేయలేదని, హమాలీలు కొరత ఉందని, ఆరబోసిన వడ్లు చాలా వరకు వానకు కొట్టుకపోయాయని, టార్పాలిన్లు కూడా ఇవ్వలేదని, సమయానికి వడ్లు కొంటే ఈ పరిస్థితి వచ్చేది కాదని, ఇప్పటికే 42 కిలోలకు 39 కిలోల చొప్పున లెక్క కడుతున్నారని, అధికారులు పట్టించుకోవడం లేదని అక్కడి రైతులు సుంకె రవిశంకర్ తో తమ గోడు వెళ్ళబోసుకున్నారు. అనంతరం సుంకె రవి శంకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు రైతు మహోత్సవాలు నిర్వహించడం సిగ్గుచేటు అని విమర్శించారు. రాష్ట్రంలో ఎక్కడా ధాన్యం కొనడం లేదని, రైతులు దయనీయ పరిస్థితిలో ఉన్నారని, ధాన్యం కుప్పలపైనే ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రకాలుగా విఫలమయిందని, ఈదురుగాలులు, అకాల వర్షాలతో రైతులు దినదినగండంగా గడుపుతుంటే ఏమాత్రం పట్టించుకోవడం లేదని ధ్వజమెత్తారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్, గ్రామగ్రామాన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయించి, ఏ ఒక్క రైతూ నష్టపోకుండా ప్రతి రైతుకూ మద్దతు ధర అందేలా చర్యలు చేపట్టారని చెప్పారు. రాజన్న సిరిసిల్ల కలెక్టర్ తో మాట్లాడుతూ పంట కొనుగోలు చేసిన వెంటనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ కో ఆప్షన్ సభ్యుడు మహ్మద్ అజ్జు, మాజీ సర్పంచ్ చిందం రమేష్, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి గుంటి శంకర్, మండలం నాయకులు నిమ్మ శ్రీనివాస్ రెడ్డి, బాపురెడ్డి, లింగయ్య, బత్తిని కమల్ గౌడ్, రాజేష్ తదితరులు ఉన్నారు.

## కమలాపూర్ లో సిపిఐ రెండవ మహాసభలు

కమలాపూర్, ప్రభాత వార్త:
కమలాపూర్ మండల కేంద్రంలోని కమిటీ హాల్ లో భారత కమ్యూనిస్టు పార్టీ మండల రెండవ మహాసభలు కొలువురు బాలరాజు అధ్యక్షతన జరిగాయి. రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆదరి శ్రీనివాస్ మాట్లాడుతూ డబుల్ బెడ్ రూములు పంచాలని, కమలాపూర్ మండల కేంద్రంలో 10 సంవత్సరాలుగా డబుల్ బెడ్ రూమ్ బిల్డింగ్ నిర్మాణం చేసి పేదవారికి పంచకుండా నిరుపయోగంగా ఉందని విమర్శించారు. గతంలో మంత్రిగా చేసిన వారు కూడా డబుల్ బెడ్ రూమ్ లు, ఇప్పటి వరకు పంచలేదని అన్నారు. కమలాపూర్ కేంద్రంలో దాదాపు 3 వేల మంది నిరుపేదలు ఉన్నారని, వారికోసం డబుల్ బెడ్ రూమ్ లు కట్టి ఇవ్వాలని డిమాండ్ చేశారు. స్థానిక ఎమ్మెల్యే నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ లు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పేరుతో కమలాపూర్ మండలానికి 90 ఇండ్లు మంజూరు చేసిందని, కానీ పేదలకు డబుల్ బెడ్ రూమ్ లు ఇవ్వాలని చెప్పారు. కమలాపూర్ బస్ స్టాండ్ నిర్మాణం లేక ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రాబోయే రోజుల్లో సిపిఐ తరపున ప్రజా పోరాటాలు చేస్తామని, ఇప్పటికైనా ప్రభుత్వం మాట నిలబెట్టుకొని పేద ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు.

**-- కమలాపూర్ మండల భారత కమ్యూనిస్టు పార్టీ నూతన కమిటీ ఎన్నిక...**

సిపిఐ మండల కార్యదర్శిగా నకిరేలు, సహాయ కార్యదర్శిగా గోలే మహేందర్, కోశాధికారిగా జక్కు రాజు గౌడ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యవర్గ సభ్యులుగా శనిగరపు వంశీ, శనీగరపు బాలు, మాస్ ప్రసాద్, బొజ్జం లక్ష్మి, జయప్రద, లచ్చయ్య, దుర్గం సంపత్, జక్కుల మహేష్, చిగురు రవి, కుమ్మరి సుధాకర్, వర్ణ శ్రీనివాసరెడ్డి, శంకర్, వాడికారి భాస్కరరావు, పెరిక భాస్కర్, రవి, బండారు రాధిక, జేరిపోతుల శిరీష, ఇసెంపల్లి ఐలయ్య, మాట్ల భాస్కర్, ఎండి. నవాబ్ లను ఎన్నుకున్నారు.



# వలస కార్మికుల పిల్లలకు విద్యా బోధ

## విద్యార్థుల ఆత్మీయ సమావేశంలో కలెక్టర్

<u>కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:</u>

జిల్లాలోని సుమారు 500 మంది వలస కార్మికుల పిల్లలకు ప్రత్యేక పాఠశాలల్లో విజయవంతంగా విద్యాబోధన పూర్తి చేయనున్నామని, కార్మికుల పిల్లలందరినీ చదువు వైపు ఆకర్షించామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.కలెక్టరేట్ ఆడిటోరియంలో వలస కార్మికుల పిల్లలు, ఉపాధ్యాయులు, యజమానులతో గురువారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వలస కార్మికుల పిల్లలు చదువుకు దగ్గర అవ్వాలనే ఉద్దేశంతో ప్రత్యేక తరగతుల ద్వారా విద్యా బోధన చేయాలని నిర్ణయించామన్నారు. ఎంపిక చేసిన 16 పాఠశాలల్లో సుమారు 500 మంది విద్యార్థులకు ప్రత్యేక ఉపాధ్యాయుల ద్వారా గత ఫిబ్రవరి మొదటి వారం నుండి బోధిస్తున్నామని అన్నారు. ఇటుక బట్టి యజమానుల సహకారంతో వారికి కావలసిన రవాణా సదుపాయం ఏర్పాటు చేశామని, యూనిఫామ్ అందించామని తెలిపారు.జిల్లా యంత్రాంగం తరఫున పిల్లలందరికీ ఆరోగ్య పరీక్షలు చేయించి అవసరమైన వ్యాక్సిన్ ఇప్పించామని అన్నారు. డెంటిస్ట్ ద్వారా వైద్య పరీక్షలు చేయించామని చెప్పారు. ఒరిస్సా కార్మికుల పిల్లల కోసం ఒరిస్సా నుండి పుస్తకాలు తెప్పించి ఇచ్చామన్నారు. బ్యాగు స్టేషనరీ, పుస్తకాలు అందజేశామని తెలిపారు. పౌష్టికాహారంతో కూడిన భోజనం అందజేశామని అన్నారు. స్వీయ రక్షణ శిక్షణ కూడా ఇచ్చామని తెలిపారు. వృత్తి నిబద్ధత, అంకితభావంతో ఉపాధ్యాయులు వీరికి చక్కని విద్యా బోధన అందించారని అన్నారు. అందువల్ల పిల్లలకు పాఠశాల పట్ల, విద్య పట్ల ఇష్టం పెరిగిందని తెలిపారు. వీరు భవిష్యత్తులో వారి రాష్ట్రాలకు వెళ్లిన తర్వాత కూడా చదువుపై దృష్టి ఉంచే అవకాశం ఉందన్నారు. ఇక్కడ కొద్దికాలంలోనే వారు చక్కటి విద్యను అభ్యసించారని, పూర్తిస్థాయిలో, పూర్తి విద్యా సంవత్సరం చదువు కొనసాగిస్తే భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో రాణించే అవకాశం ఉందని పేర్కొన్నారు. యజమానులు, తల్లిదండ్రులు ఈ దిశగా వారిని ప్రోత్సహించాలని సూచించారు. ఈనెల 24 వరకు తరగతులు ఈ పిల్లలకు కొనసాగుతాయని, చివరి పరీక్ష నిర్వహించి ప్రగతి పత్రాలు అందజేస్తామని తెలిపారు.అనంతరం యజమానులకు సర్టిఫికెట్ అందజేశారు. ఉపాధ్యాయులను సన్మానించారు. వలస కార్మికుల పాఠశాల పిల్లల నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి జనార్దన్ రావు, నెహ్రూ యువ కేంద్ర కోఆర్డినేటర్ రాంబాబు, జిల్లా సైన్స్ ఆఫీసర్ జైపాల్ రెడ్డి, క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, గంగాధర మండల విద్యాధికారి ఏనుగు ప్రభాకర్ రావు, ఇటుక బట్టి యజమానుల సంఘం అధ్యక్షుడు హరిచంద్ర ప్రసాద్ పాల్గొన్నారు. జింకల పార్క్ సందర్శన: వలస కార్మికుల పిల్లలతో నిర్వహించిన సమావేశం అనంతరం వారిని విద్యా శాఖ అధికారులు జింకల పార్కు, ఉజ్వల పార్క్ సందర్శనకు తీసుకెళ్లారు. పిల్లలు ఉత్సాహంతో పార్కులో ఉల్లాసంగా గడిపారు.





కరీంనగర్ వార్త

## పశువులను అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవు...

### తిమ్మాపూర్ సీ. ఐ జి. సదన్ కుమార్

<u>తిమ్మాపూర్, ప్రభాత వార్త :</u>

పశువులను అక్రమంగా రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తిమ్మాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గడ్డం సదన్ కుమార్ అన్నారు.గురువారం తిమ్మాపూర్ సర్కిల్ కార్యాలయం లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీ ఐ సదన్ కుమార్ మాట్లాడుతూ సర్కిల్ పరిధిలోని ముస్లింలు, హిందువులు ఐక్యత ఉండాలన్నారు.ఐక్యత సోదరా భావంతో ప్రశాంతంగా ఈ బక్రీద్ పండుగ జరుపుకోవాలని సూచించారు.ఎక్కడైనా సమస్యలు తలెత్తితే పోలీసులను సంప్రదించాలని కోరారు.పశువులను అక్రమంగా రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు



## పచ్చనూరులో.. వైభవంగా హనుమాన్ శోభాయాత్ర..

<u>మానకొండూర్, ప్రభాతవార్త :</u>

మండల పరిధిలోని పచ్చునూర్ గ్రామంలో గురువారం సాయంత్రం



గ్రామంలోని హనుమాన్ భక్తులు శోభయాత్ర అత్యంత వైభవంగా నిర్వహించారు. గ్రామంలోని సీతారామాంజనేయ స్వామి దేవాలయం నుండి ఆంజనేయ స్వామి దేవాలయం వరకు హనుమాన్ భక్తులు భక్తి పాటలతో భజనలు చేపడుతూ శోభయాత్రను చేపట్టారు. గ్రామంలోని పాడిపంటలు పశువులు, ప్రజలు ఆయురారోగ్యాలతో జీవించేలా చూడు స్వామి అంటూ భక్తులు వేడుకున్నారు. గ్రామంలో జై శ్రీరామ్.. జై హనుమాన్ నామస్మరణంతో మారుమోగింది. ఈ కార్యక్రమంలో హనుమాన్ భక్తులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ జన్మదిన వేడుకలు..

<u>మానకొండూర్, ప్రభాతవార్త :</u>

మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే డా. రసమయి బాలకిషన్ జన్మదిన వేడుకలు గురువారం మాన కొండూర్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు, మాజీ జడ్పీటీసీ తాళ్లపెల్లి శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు జన్మదిన వేడుకలలో పాల్గొని సంబరాలు జరుపుకున్నారు ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా బిఆర్ఎస్ పార్టీ కరీంనగర్ జిల్లా అధ్య క్షులు,మాజీ సుడా చైర్మన్ జీవి రామకృష్ణారావు, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గడ్డం నాగరాజు పాల్గొని కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి ఘనంగా జన్మదిన వేడుకలను నిర్వహించారు. అనంతరం వృద్ధులకు, హనుమాన్ దీక్ష స్వాములకు పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జీవి రామకృష్ణరావు మాట్లాడుతూ 2001 నుండి కెసిఆర్ వెన్నంటే ఉండి తన ఆటపాటలతో తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసి ప్రత్యేక రాష్ట్ర సాధనలో కీలక భూమిక పోషించిన గొప్ప నాయకుడు రసమయి బాలకిషన్ బాలకిషన్ అని, అయన నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షి ంచారు. ఈ వేడుకలలో బిఆర్ఎస్ నాయకులు శాతరాజు యాదగిరి, పిట్టల మధు, ఎరుకల శ్రీనివాస్ గౌడ్, రామంచ గోపాల్ రెడ్డి, సాయి వేణి రాజు, అడప శ్రీనివాస్, గుర్రం కిరణ్ గౌడ్, నెల్లి మురళి, సాయవేణి రాజు,ఇస్కుల్ల అంజయ్య, దండ బోయిన శేఖర్, పిండి సందీప్, బొల్లం శ్రీనివాస్, వీర్ల దిలీప్, పార్టీ శ్రేణులు తదితరులు ఉన్నారు.



## అంకితభావంతో నాణ్యమైన విద్యను అందించాలి కలెక్టర్ పమేలా సత్పతి

<u>కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:</u>

ప్రభుత్వ ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేస్తూ మారుతున్న కాలానికి అనుగుణంగా నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.ప్రభుత్వ పాఠశాల విద్యను బలోపేతం చేసే కార్యక్రమంలో భాగంగా జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉపాధ్యాయులకు విభిన్న అంశాలలో ఐదు రోజుల శిక్షణ కార్యక్రమం కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఈ టెక్నో స్కూల్లో నిర్వహిస్తున్నారు. మొదటి దఫాలో 500 మంది ఉపాధ్యాయులకు ఈనెల 13 నుండి 17 వరకు శిక్షణ కొనసాగుతోంది.గురువారం ఈ కార్యక్రమానికి హాజరైన కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ ప్రభుత్వ ఉపాధ్యాయులపైన బోధనాపరమైన బాధ్యతలే కాకుండా విద్యార్థుల సంరక్షణ బాధ్యతలు కూడా ఉన్నాయని అన్నారు. వృత్తి నిబద్ధత, అంకితభావంతో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని సూచించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా నూతన నైపుణ్య మెళకువలు నేర్చుకొని విద్యార్థులకు బోధించాలని తెలిపారు. ఇప్పటికే జిల్లాలో ప్రభుత్వ విద్యార్థుల కోసం అనేక విభిన్న కార్యక్రమాలను అమలు చేస్తున్నామని, రానున్న విద్యా సంవత్సరంలోనూ ఈ కార్యక్రమాలు కొనసాగిస్తూ మరిన్ని కొత్త సేవలను ఆవిష్కరిస్తామని తెలిపారు. ముఖ్యంగా ప్రతి పాఠశాలలో లైబ్రరీ ఉండేలా చూస్తామని వివరించారు.అనంతరంపోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ విద్యార్థులకు ఉపాధ్యాయులు ఆదర్శంగా నిలవాలన్నారు. సమాజంలో జరుగుతున్న నేరాలు, రక్షణ చర్యల గురించి క్షుణ్ణంగా అవగాహన కలిగి ఉండాలని అన్నారు. తద్వారా విద్యార్థులకు చదువుతోపాటు సంరక్షణ చర్యలను కూడా తెలియజేయవచ్చని, నేరాలు జరగకుండా అరికట్టవచ్చని సూచించారు. నిత్యం విద్యార్థులను గమనిస్తూ చెడుదోవ పట్టకుండా కాపాడాలని, వారిని నిత్యం పలకరిస్తూ విద్యార్థుల్లో అకస్మాత్తుగా కలిగే మార్పులను గమనించాలని తెలిపారు. మాదకద్రవ్యాల బారిన పడకుండా వారిని కాపాడాలని, రోడ్డు భద్రత ట్రాఫిక్ పై అవగాహన వంటివి వారికి కల్పించాలని సూచించారు. ఈ సందర్భంగా ఫోక్సో, యాంటీ డ్రగ్, ట్రాఫిక్, డిజిటల్ అరెస్ట్ వంటి విషయాలపై ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి జనార్ధన్ రావు, అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి, క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, జిల్లా సైన్స్ అధికారి జైపాల్ రెడ్డి, కోఆర్డినేటర్లు ఆంజనేయులు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ నాయకుల దిష్టిబోమ్మ దగ్ధం..

## ఎంపి ఈటల చిత్రపటానికి పాలాభిషేకం..

*జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర సాధనలో ముందున్న వ్యక్తి, ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావంలో అలుపెరగని నాయకుడు ఈటల రాజేందర్‌పై కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్, జగ్గారెడ్డిల వ్యాఖ్యలను ఖండిస్తూ, కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గ బిజెపి నాయకులు శీలం శ్రీనివాస్, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ ఎర్రంరాజు సురేందర్‌రాజుల ఆధ్వర్యంలో జగ్గారెడ్డి దిష్టిబోమ్మను దగ్ధం చేసి, తెలంగాణ సాధనలో కష్టించిన నాయకుడు ఎంపి ఈటల రాజేందర్ చిత్రపటానికి గురువారం పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి పరుష పదజాలంతో ఈటల రాజేందర్‌ను విమర్శించినప్పుడు పిసిసి అధ్యక్షులు జగ్గారెడ్డిని మందలించడం మానేసి, ప్రజా నాయకుడు ఈటల రాజేందర్ కులంపై విమర్శలు చేయడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. తెలంగాణ సభ్య సమాజం తలదించుకునే విధంగా ఉన్న కాంగ్రెస్ పార్టీ విధానాలను ప్రజలు గమనిస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ప్రజాపాలనను పక్కనపెట్టి కులాలతో రాజకీయం చేయడం కాంగ్రెస్ పార్టీకి అనావాయితీగా వస్తుందని వారు ఎద్దేవ చేసారు. సమైక్యవాది జగ్గారెడ్డి తెలంగాణ ఉద్యమ నాయకులపైన ఆనాడు దాడులు చేయించడమే కాకుండా సమైక్యరాగం పాడిన తెలంగాణ ద్రోహి అని ఆయన గుర్తు చేసారు. ప్రజాపక్షపాతి నాయకుడైన ఈటల రాజేందర్‌పైన కాంగ్రెస్ పార్టీ నాయకులు విమర్శలు చేయడం దొంగే దొంగ అన్నట్లుగా ఉందన్నారు. బిసి, ముదిరాజ్ కులానికి చెందిన ఈటల రాజేందర్ కులం గురించి మాట్లాడడం పిసిసి అధ్యక్షులకు తగదని వారు అన్నారు. ఆనాడు తెలంగాణ కోసం కొట్లాడితేనే నేడు ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ఉన్నాడన్నారు. రాబోయే రోజులలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తప్పక గుణపాఠం చెప్తారని ఆయన అన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని ఆయన డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రమారెడ్డి, సునీల్, సమ్మయ్య, సుదాకర్, అహ్మద్‌పాషా, మధు, పరుశురాం, శివ, హరికుమార్, శివ, వెంకటేష్, రవీందర్, రాములు, గంగభవాని, సమ్మయ్య, రాజు, సమ్మిరెడ్డిలతో పాటు పలువురు పాల్గొన్నారు.



## భక్తిశ్రద్ధలతో శ్రీ సంతోషిమాత దేవాలయ మహా కుంబాభిషేకం ఉత్సవాలు ప్రారంభం..

*జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:*

అమ్మలగన్న అమ్మ ముగ్గురు అమ్మల మూల పూటమ్మ.. సృష్టికే మూలాధారమైన శ్రీ సంతోషిమాత దేవాలయంలో 25వసంతాలు పూర్తయిన సందర్భంగా ఆలయ కమిటీ పాలకంవర్గం మహాకుంభాభిషేక మహోత్స వాల గురువారం ప్రారంభించింది. ఈ కార్యక్రమానికి శ్రీశ్రీశ్రీ మఠ పీఠాధిశ్వరులైన శ్రీ సచ్చిదానంద సరస్వతి మహా స్వామి కరకములచే మహాకుంభాభిషేక కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఉదయం 8గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థాపిత దేవతపూజలు, స్థాపిత దేవత హోమంలు, సహస్ర ఘట పూజలు, చండీ, రుద్ర నవగ్రహా మహాలక్ష్మి యాగంలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యాక్రమానికి జమ్మికుంట పట్టణంలోని ప్రముఖ వ్యాపారులు, వ్యాపార, వాణిజ్య వర్గాలు సంతోషిమాత అమ్మవారి భక్తులు అధిక సంఖ్యలో హజరై అమ్మవారి చండీహోమంలో పాల్గొన్నారు. ఈ మహా కుంభాభిషేకాల సందర్భంగా ఆలయాన్ని సర్వంగా సుందరంగా తీర్చిదిద్దారు. ఆలయ కమిటీ అధ్యక్షులు చందా రాజు, ఆకినపల్లి మురళి, యాద సతీష్‌ల ఆధ్వర్యంలో ఆశేశంగా తరలివచ్చిన భక్తులకు అన్ని విధాల ఏర్పాట్లు చేసార. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు, మహాఅన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూజరులు బ్రహ్మశ్రీ మండలేముల కపర్తి శర్మ, బ్రహ్మశ్రీ ఎలుబాక వరప్రసాద్ శర్మ, బ్రహ్మశ్రీ మండలేముల దుర్గా ప్రసాద్ శర్మ, ఆలయ అర్చకులు బ్రహ్మశ్రీ వసంత్ శర్మ, రతన్ శర్మల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. శుక్రవారం ఉదయం 7.30నిమిషాల నుండి మధ్యాహ్నాం ఒంటి గంట వరకు పీఠాధిపతుల చేతుల మీదుగా మహాకుంభాభిషేక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ చైర్మన్ చంద రాజు తెలిపారు. ఈ మహాకుంబాభిషేక కార్యక్రమానికి హైద్రాబాద్ నుండి బ్రహ్మశ్రీ గంగధర కేదరనాథ్ శర్మ ఘణపాఠి, బ్రహ్మశ్రీ గుడి చంద్రశేఖర్ శర్మ, విశిష్ట అతిథులుగా హాజరవుతున్నారని చందరాజు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో హజరై మహాకుంభాభిషేకం కార్యక్రమంలో పాలుపంచుకోవాలని ఆలయ కమిటీ చైర్మన్ చందరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణ సిఐ వరంగంటి రవి, అయిత మహేష్, అయిత యుగేందర్, ఒల్లాల బాబయ్య, జడల భాస్కర్‌లతో పాటు పలువురు ప్రముఖ వ్యాపారులు వందల సంఖ్యలో పాల్గొన్నారు.



## గ్యాస్ వినియోగదారులకు నాణ్యమైన సేవలు

### -- పివి మదన్ మోహన్ రావు

*జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త:*

హుజురాబాద్ ప్రాంతంలోని గ్యాస్ వినియోగదారులకు అంబుజా గ్యాస్ ఏజెన్సీ ద్వారా నాణ్యమైన సేవలు అందిస్తున్నట్లు తెలంగాణ గ్యాస్ డీలర్ల సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి, అంబుజా గ్యాస్, మేనేజింగ్ పార్ట్నర్ పివి మదన్ మోహన్ రావు అన్నారు. గురువారం హుజురాబాద్ పట్టణంలోని మామిండ్లవాడలో గల అంబుజా గ్యాస్ ఏజెన్సీలో 36వ వార్షికోత్స వ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1989 లో ప్రారంభమై ఈ ప్రాంత గ్యాస్ వినియోగదారులకు నాణ్యమైన, మెరుగైన, నమ్మకమైన సేవలను అందిస్తూ మంచి పేరు సాధించిందని అన్నారు. తమ సంస్థ కేవలం వ్యాపారం కోసమే కాకుండా వినియోగదారుల భద్రత పై దృష్టిపెట్టిందన్నారు. వారికి అన్ని రకాల సేవలను ఎప్పటికప్పుడు అందిస్తూ వారి నమ్మకాన్ని పొందిందని అన్నారు. సిలిండర్ కోసం 8454955555 ను ఉపయోగించాలని అన్నారు. ఈ సందర్భంగా ఏజెన్సీలో పనిచేసే సిబ్బంది, ఉద్యోగులను సన్మానించారు. ఈ కార్యక్రమలో మేనేజర్ దేవేందర్ రెడ్డి, గోపాల్ రెడ్డి, కరాటే రమేష్, సుధాకర్ రెడ్డి, పవన్, శరత్, భరత్, భరత్ రెడ్డి, సరిత, కనుకయ్య, భాస్కర్, సురేశ్, ప్రభు, దామోదర్, ప్రశాంత్, కుమార్, సాగర్, నర్స య్య, రాంబాబు, శ్రీనివాస్, రాజు, హరీష్, కమలాకర్, అనిల్, సురేశ్, ప్రేమ్, చిన్న, సమ్మయ్య పాల్గొన్నారు.




## జిల్లా స్థాయి రబ్బి జట్టు ఎంపిక

*హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:*

హుజురాబాద్ మండలం చెల్పూర్ గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఆవరణలో గురువారం 8వ జిల్లా స్థాయి అండర్ - 18 బాలబాలికల రబ్బి జట్టు ఎంపిక జరిగింది. జిల్లాలోని 16 మండలాల నుంచి 120 మంది రబ్బి క్రీడాకారులు ఎంపిక కోసం హాజరయ్యారని, వారి నుండి బాల, బాలికల జిల్లా జట్టు ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో చెల్పూర్ పిడి చిరుత శ్రీనివాస్, రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్స్ సొల్లు సారయ్య, కొన్ని రాజిరెడ్డి, కే. పాపిరెడ్డి, చిరంజీవి చారి, రబ్బి అసోసియేషన్ అధ్యక్షులు రంగు నిరంజన్ చారి, సత్య నారాయణ, సిహెచ్. కవిత, క్రీడాకారులు పాల్గొన్నారు.



# హుజూరాబాద్ వార్త



## సింగాపూర్ కిట్స్ లో ఎన్.సి.సి అడ్వాన్స్డ లీడర్ షిప్ క్యాంప్

*హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:*

హుజురాబాద్ మండలం సింగాపూర్ గ్రామంలోని కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్.సి.సి విద్యార్థులకు అడ్వాన్స్డ లీడర్ షిప్ క్యాంపు ను లెఫ్టినెంట్ కల్నల్ ఏకే జయంత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ శిబిరం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ డైరెక్టర్ ఆధ్వర్యంలో 9వ



బెటాలియన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎన్.సి.సి ద్వారా ఉత్తమ బాధ్యత కలిగిన పౌరులు తయారవుతారని అన్నారు. ఈ శిక్షణ శిబిరంలో ఎన్.సి.సి క్యాడేట్లకు వివిధ రంగాల్లో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. లీడర్ షిప్ క్వాలిటీస్, పర్స నాలిటీ డెవలప్ మెంట్, ఎస్.ఎస్.బి సెలెక్షన్, మ్యాప్ రీడింగ్, ఫీల్డ్ క్రాప్ టు బాటిల్ క్రాఫ్, వెపన్ ట్రైనింగ్, హెల్త్ అండ్ హైజిన్, డ్రిల్ విత్ వెపన్ లలో శిక్షణ ఇస్తారని అన్నారు. అనంతరం నిజామాబాద్ సునీల్ అబ్రహం మాట్లాడుతూ భారత సాయుధ దళాలలో ప్రవేశానికి కావలసిన శిక్షణ ఇస్తారని అన్నారు. జాతీయ సమగ్రత, క్యారియర్ ఆపర్చునిటీస్ లలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. కిట్స్ ఎన్.సి.సి అధికారి మేజర్ డాక్టర్ కె. రవీంద్రబాబు మాట్లాడుతూ అడ్వాన్స్డ లీడర్ షిప్ క్యాంప్ లో 310 క్యాడెట్లు పాల్గొంటున్నారని, ఈ క్యాంపు మే 25న ముగుస్తుందని, అన్యువల్ ట్రైనింగ్ క్యాంప్ కూడా నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో నైన్ తెలంగాణ బెటాలియన్ ఎన్.సి.సి అధికారులు మేజర్ సాగర్ సింగ్, సుబేదార్, సూర్య ప్రకాష్ పాల్గొన్నారు.

## ఈ నెల 20న చేపట్టే సమ్మెకు ఎంపిడివో కు నోటీసు ఇచ్చిన కార్మికులు

*జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:*

తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జమ్మికుంట మండల కమిటి ఆధ్వర్యంలో ఈ నెల 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో మండలంలోని కార్మికులందరూ సార్వత్రిక సమ్మెలో పాల్గొంటారని కార్యాలయంలో గురువారం ఎంపిడివో భీమేష్ కి సమ్మె నోటీసును అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్ పాల్గొని మాట్లాడుతూ శతాబ్ద కాలంగా కార్మిక వర్గం అనేక ప్రాణ త్యాగాలు చేసి పోరాటాలతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చి, దేశంలోని కార్మిక వర్గానికి నష్టం చేసే విధంగా, కేంద్ర ప్రభుత్వం చట్టాల సవరణ చేస్తుందని, దీనిని కార్మిక సంఘాలు అన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయని, ఈ నాలుగు లేబర్ కోడులను రద్దు చేసేంత వరకు ఐక్య పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఎండిగా రవీందర్ రావు, యూనియన్ మండల కార్యదర్శ లద్దునూరి కుమార్, మండల కోశాధికారి మేకమల్ల రాము, కమిటి సభ్యులు రాజయ్య, సంపత్, తిరుపతి, రవి, మైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



ఇంటర్మీడియట్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లాలోని కలెక్టర్ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా అధ్యక్షతన ఇంటర్మీడియట్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలపై సంబంధిత అధికారులతో గూగుల్ మీట్ ద్వారా సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. మే 2025 ఇంటర్మీడియట్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలు (థియరీ) ఈనెల 22 నుంచి 28వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. మొదటి ఏడాది పరీక్షలు ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు అని, రెండో ఏడాది పరీక్షలు మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు జరగనున్నాయన్నారు. జిల్లాలో ఏర్పాటు చేసిన 10పరీక్ష కేంద్రాల్లో 2383మంది మొదటి సంవత్సరం విద్యార్థులు, 1560 రెండవ సంవత్సరం విద్యార్థులతో కలిపి మొత్తం 3943మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరవుతున్నారని వెల్లడించారు. ఈ మేరకు 10మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 10మంది డిపార్ట్‌మెంటల్ అధికారులు, ఒక అదనపు చీఫ్ సూపరింటెండెంటు, ఒక కస్టోడియన్, ఒక ఫ్లయింగ్ స్క్వాడ్‌ను నియమించామన్నారు. నిర్దేశించిన మూడు మార్గాల ద్వారా ప్రశ్నపత్రాలను ఆయా పరీక్ష కేంద్రాలకు పటిష్ట భద్రత నడుమ చేరవేయాలన్నారు. ఆయా పరీక్షా కేంద్రాల్లో నిఘా నేత్రాలను (సీసీ కెమెరాలు) సరిచూసుకోవాలన్నారు. విద్యార్థులు ఆయా పరీక్ష కేంద్రాలకు సకాలంలో చేరుకునే విధంగా అధిక సంఖ్యలో బస్సులు ఏర్పాటు చేయాలన్నారు. ఆరోగ్య సిబ్బంది సరిపడా ఔషధ నిల్వలతో కేంద్రాల వద్ద అందుబాటులో ఉండాలన్నారు. అలాగే ద్వారా హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. అదే విధంగా దివ్యాంగ విద్యార్థులకు స్క్రైబ్ సౌకర్యాన్ని కల్పించాలని, అందుకు సంబంధించిన పత్రాలను సమర్పించాలని, ప్రతి కేంద్రంలో ర్యాంప్ వసతి, తదితర మౌలిక సదుపాయాలను సమకూర్చాలని సూచించారు. విద్యార్థులు ఏమైనా సందేహాలు ఉంటే టెలీ మానస్ టోల్ ఫ్రీ నంబర్ 14416లో సంప్రదించాలని, తమ సమస్యలను నివృత్తి చేసుకోవాలని కోరారు. ఈ సమన్వయ సమావేశంలో డీఐఈఓ జితేందర్ రెడ్డి, బీసీ సంక్షేమ అధికారి రవీందర్, ఇతర సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తారాస్థాయికి చేరిన కాంగ్రెస్‌లో విబేధాలు

**- ముదిరిన పాత, కొత్త వర్గాల పంచాయతీ**

**- మండలకాంగ్రెస్ అధ్యక్షపదవికోసం వినతులు..?**

**- 18మంది మేర అధ్యక్షపదవికోసం డీసీసీకి వినతులు..!**

*బచ్చన్నపేట, మే 15 ప్రభాతవార్త :*



కాంగ్రెస్ పార్టీలో అంతర్గత విభేదాలు తారాస్థాయికి చేరుకున్నాయి. జనగామ నియోజకవర్గంలోని బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ మరోమారు ప్రజల సాక్షిగా నిట్టనిలువునా రెండు వర్గాలుగా చీలిపోయింది. కాంగ్రెస్ అధిష్ఠానం ఎంత సర్దిచెబుతున్నప్పటికీ ఇక్కడ మాత్రం మాదంటే మాది అనే మాదిరిగా వర్గపోరు బయటపడుతోంది. జనగామ నియోజకవర్గం బచ్చన్నపేట మండలం కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్ష పదవి కోసం పలు గ్రామాలకు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు జిల్లా అధిష్ఠానం మేరకు వినతులు అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకుల నుంచి వస్తున్న సమాచారం మేరకు, కాంగ్రెస్ పార్టీలో 2017కు ముందు పార్టీలు మారకుండా కష్టపడి పనిచేసిన సీనియర్ కాంగ్రెస్ నాయకులకు మండల పార్టీ పదవి అర్హులుగా ఎంపిక చేస్తాం అనడంతో పలు గ్రామాల నుండి 18మంది మేరకు అదిష్టానంకు దరఖాస్తులు చేసుకున్నట్లు తెలుస్తోంది. పార్టీలో బీసీలకే ప్రాధాన్యత ఇవ్వాలని కొందరు కోరగా, ఏ కులమైనా మండల పార్టీ అధ్యక్ష పదవికి, అందరి ఆమోదంతో అర్హులు అయితే చాలని సీనియర్ నాయకులు భావిస్తున్నారు.. మండల పార్టీ నిర్ణయం తదుపరి గ్రామ శాఖ అధ్యక్ష పదవులు ఆయా గ్రామాల నుండి వస్తున్న దరఖాస్తుల మేరకు మార్పులు జరగతాయని తెలుస్తోంది...

# దాడికి ప్రతి దాడి సరి అయింది కాదు

**-అనవసరమైన సంఘటనలలో పాల్గొని కేసుల పాలు కావద్దు**

**-నర్సంపేట ఏసీపీ రవీందర్ రెడ్డి**

*నల్లబెల్లి, మే 15, ప్రభాతవార్త*



దాడికి ప్రతి దాడి సరియైనది కాదని ఆ దాడి బాధితులకు పోలీస్ శాఖ ద్వారా చట్టపరంగా న్యాయం జరుగుతుందని నర్సంపేట ఏసీపీ మూడుచెక్కలపల్లి గ్రామస్తులకు చట్టాలపై అవగాహన కల్పించారు. మండలంలోని మూడుచెక్కలపల్లి గ్రామంలో ఇటీవల జరిగిన హత్య సంఘటనపై నిందితులను అరెస్టు చేసి రిమాండ్కు పంపిన విషయం తెలిసిందే. హత్య జరిగిన సంఘటనలో మృతి చెందిన మృతుని బంధువులు హత్యకు పాల్పడిన వ్యక్తుల మధ్య గొడవలు జరుగుతుండడంతో దీనిపై విషయం తెలుసుకున్న ఏసీపీ మూడుచెక్కలపల్లి గ్రామానికి చేరుకొని గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దాడులు చేసిన వారిపై పోలీసులకు ఫిర్యాదు చేసి తగు న్యాయం, రక్షణ పొందాలే తప్ప దాడికి ప్రతి దాడి చేస్తే ముందుగా దాడికి పాల్పడిన వారితోపాటు తర్వాత దాడికి పాల్పడిన వారిపై సైతం కఠినంగా వ్యవహరించడంతో పాటు కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. అనవసరమైన సంఘటనలలో తల దూర్చి ఉజ్వల భవిష్యత్తును పాడు చేసుకోకూడదని ఆయన గ్రామస్తులకు సూచించారు. ఎవరైనా చట్టాన్ని అతిక్రమిస్తే ఎంతటి వారి పైన కఠిన చర్యలు తీసుకోక తప్పదని ఆయన పేర్కొన్నారు. అనంతరం గ్రామస్తులకు చట్టాలపై అవగాహన కల్పించారు.

**నల్లబెల్లి ఠాణాలో ఏసిపి ఆకస్మిక తనిఖీ.......**

నల్లబెల్లి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్(ఠాణా)ను నర్సంపేట ఏసీపీ రవీందర్ రెడ్డి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా రికార్డులను పరిశీలించి మండలానికి సంబంధించిన సరిహద్దులను తదితర అంశాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్తవ్య నిర్వహణలో సమాజంలోని పోలీసులు ప్రజలకు స్నేహితులని వారికి రక్షణ కల్పించడంతోపాటు అందుబాటులో ఉండడం మన బాధ్యత అని ఆయన గుర్తు చేశారు. పెండింగ్ కేసులకు సంబంధించిన ఫైళ్లను త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన సిబ్బందిని ఆదేశించారు. పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని ఆయన పేర్కొన్నారు. వీరి వెంట స్థానిక ఎస్సై వి.గోవర్ధన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రామప్పలో హెరిటేజ్ వాక్ సక్సెస్ కావడంతో కళ్ళలో నిప్పులు పోసుకుంటున్నారు

**నిస్సిగ్గుగా అబద్ధాలు ప్రచారం చేస్తున్నారు**

**పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క**

*ములుగు, మే 15, ప్రభాతవార్త :*



యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయం వద్ద హెరిటేజ్ వాక్ సక్సెస్ కావడంతో బిఆర్ఎస్ నేతలు కళ్ళలో నిప్పులు పోసుకుంటున్నారని, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క అన్నారు. ఇండియాకు ట్రంప్ వచ్చినప్పుడు తోక పట్టుకొని తిరిగిన నాయకులు ఎలాంటి సంప్రదాయాలు పాటించారు అందరికీ తెలుసు అని, గిరిజన సంప్రదాయంలో గుళ్లలోకి కాళ్లు కడుగుకొని వెళ్లడం సంప్రదాయమని అదే రామప్పలో పాటించారని, అందులో ఒక అమ్మాయి ఈవెంట్ మేనేజ్మెంట్ అమ్మాయి కాళ్లకు నీళ్లు పోసిందని దానిని పట్టుకుని తెలంగాణ ప్రభుత్వం చేసిందని బదనాం చేస్తున్నారని, ఆమె తెలిపారు. టిఆర్ఎస్ నాయకులు నిస్సిగ్గుగా దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. కవితమ్మ కాళ్ల దగ్గర కలెక్టను కూర్చోబెట్టినప్పుడు కేసీఆర్ కలెక్టర్లతో కాళ్లు మొక్కించుకున్నప్పుడు మీకు గుర్తు రాలేదా, దానికి వ్యతిరేకంగానే కదా ప్రజలు మిమ్మల్ని ప్రక్కన పెట్టారని అన్నారు. ఆత్మగౌరవం గురించి మాట్లాడే అర్హత మీకు లేదని తెలంగాణ పేరుని పార్టీ పేరులో నుంచి తీసేశారు కదా, సబితా ఇంద్రారెడ్డి ములుగు మీద పచ్చి అబద్ధాలు చెబుతున్నారని సీతక్క పేర్కొన్నారు.

# మాధవానంద సరస్వతి చేతుల మీదుగా పుష్కర స్నానం ప్రారంభం

**-మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు**

**దంపతుల స్నానం, ప్రత్యేక పూజలు,**

*కాళేశ్వరం, మే 15, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరం త్రివేణి సంగమంలో గణపతి పూజతో సరస్వతి పుష్కరాలు ప్రారంభం అయ్యాయి. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు దంపతులు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, భూపాలపల్లి శాసనసభ్యుల గండ్ర సత్యనారాయణ రావు, హైకోర్టు న్యాయమూర్తి సూరపల్లి నందలు తెల్లవారుజామున 5.44 నిమిషాలకు శ్రీ శ్రీ శ్రీ మాధవానంద సరస్వతి చేతుల మీదుగా పుష్కర స్నానం ఆచరించారు.



# 100 కంపెనీలు... 3వేల ఉద్యోగ అవకాశాలు

-గోదావరిఖనిలో సింగరేణి ఆధ్వర్యంలో మెగా జాబ్‌మేళా
-నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలి
-సింగరేణి సిఅండ్ఎండి ఎన్.బలరాం నాయక్

గోదావరిఖని, ప్రభాతవార్త:

సింగరేణి ప్రాంత నిరుద్యోగ యువతకు వివిధ ప్రైవేట్‌కంపెనీలలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం గోదావరిఖనిలో ఈ నెల 18న సింగరేణి ఆధ్వర్యంలో మెగా ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు సింగరేణి సిఅండ్ఎండి ఎన్.బలరామ్‌గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ మెగా జాబ్‌మేళాలో హైదరాబాద్‌ప్రాంతానికి చెందిన సుమారు 100 ప్రైవేట్‌సంస్థలలో వివిధ విభాగాల్లో 3 వేల ఖాళీలు భర్తీ కోసం ఎంపిక జరుగుతుందన్నారు. నిరుద్యోగ యువత హైదరాబాద్‌లాంటి నగరాలకు వెళ్లి ఉద్యోగాల కోసం ప్రయత్నాలు చేయడం



వ్యయ ప్రయాసలతో కూడుకుని ఉంటోందని, ఈ నేపథ్యంలో పలు కంపెనీల ప్రతినిధులతో మాట్లాడి స్థానికంగా ఉద్యోగ మేళాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడిరచారు. దీనిని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఇటువంటి జాబ్‌మేళాలు ఇకపై ఇతర ఏరియాలలో కూడా నిర్వహించడం జరుగుతుందన్నారు. సింగరేణి సంస్థలో ఉద్యోగ నియామకాలతో పాటు, నిరుద్యోగ యువత అందరికీ ఏదో ఒక ఉపాధి లేదా ఉద్యోగం కల్పించడం కోసం ఈ తరహా కార్యక్రమాలను సింగరేణి సంస్థ స్వచ్ఛందంగా చేపడుతుందని, ఈ అవకాశాలను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సింగరేణి సంస్థ సింగరేణి ప్రాంత నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం స్కిల్‌డెవలప్మెంట్‌ సెంటర్లను ఇప్పటికే మందమర్రి, రామగుండం1, భూపాలపల్లి ఏరియాలలో ప్రారంభించామని ఇతర ఏరియాల లో కూడా త్వరలో ప్రారంభిస్తున్నామన్నారు. యువతలో నైపుణ్యాలు పెంచడమే కాకుండా వారికి ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు వీలుగా జాబ్‌మేళాలను కూడా ఏర్పాటు చేయిస్తున్నట్లు వివరించారు.

## దేశ వ్యాప్త సమ్మెను సింగరేణి కాంట్రాక్టు కార్మికులు జయప్రదం చేయాలి

గోదావరిఖని, ప్రభాతవార్త:



ఈ నెల 20న జరుగనున్న దేశ వ్యాప్త సమ్మెలో సింగరేణి కాంట్రాక్టు కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల జెఎసి నాయకులు పిలుపునిచ్చారు. సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని పలు కాంట్రాక్టు కార్మికుల అడ్డాలపై గురువారం దేశ వ్యాప్త సమ్మె కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా జెఎసి నాయకులు వేల్పుల కుమారస్వామి మాట్లాడుతూ దేశాన్ని పాలిస్తున్న కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తుందని అన్నారు. కార్మికుల హక్కులను మోడీ సన్నిహితులకు కట్టబెట్టే ప్రయత్నం చేస్తోందని తెలిపారు. మన పూర్వీకులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను 4 లేబర్‌కోడ్లుగా తీసుకువచ్చి వాటిని మోడీ అనుచరులకు అనుకూలంగా మార్చారని, ఈ లేబర్‌కోడ్లు అమల్లోకి వస్తే కార్మికులు యజమానులకు బానిసలుగా మారే అవకాశం ఉందని అన్నారు. పని గంటలు, కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత లాంటి అనేక హక్కులు కోల్పోయే ప్రమాదం ఉన్నదని అన్నారు. కార్మికులు అడ్డా కూలీలుగా మారే అవకాశం ఉందని తెలిపారు. ఉపాధి కోల్పోయి కుటుంబాలు రోడ్డున పడే అవకాశాలు ఉన్నాయని అన్నారు. అందుకే 4 లేబర్‌కోడ్లు రద్దు చేయాలని, కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని దేశవ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాలు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్‌చేస్తూ ఈ నెల 20 న సమ్మెకు పిలుపు నివ్వడం జరిగిందని, ఈ సమ్మెలో సింగరేణి ఆర్జీ 1లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జెఎసి నాయకులు మేదరి సారయ్య, తోకల రమేష్, విశ్వనాథ్, మద్దెల శ్రీనివాస్, రత్న కుమార్, ఉపేందర్, రాజు, రవి, శ్రీనివాస్, కిరణ్, రాములు, రాజేందర్, మధు, మహేందర్ తదితరులున్నారు.

## ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ను కలిసిన జిల్లా స్వచ్ఛభారత్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ గారిని ఎమ్మెల్యే క్వార్టర్స్ లో కలిసిన జగిత్యాల జిల్లా స్వచ్ఛ భారత ఔట్ సోర్సింగ్ డ్రైవర్స్ అసోసియేషన్ సభ్యులు ..తమ నెల వారి చెల్లించే జీతం 20 వేలకు బదులు 16 వేలు చెల్లించారని ఇట్టి సమస్యను పరిష్కరించి తమ జీతాన్ని యథావిధిగా చెల్లించాలని కోరుతూ ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ గారిని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు

## గ్రంథాలయాలతో మేధస్సు పెంపు

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు.
జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



గ్రంథాలయాల ఏర్పాటుతో మేధస్సు పెంపొందుతుందని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అన్నారు .జగిత్యాల పట్టణంలో గాంధీనగర్ ప్రైమరీ స్కూల్ లో , జిల్లా కేంద్ర గ్రంథాలయంలో 8 లక్షల తో గురువారం అభివృద్ధి పనులకు భూమి పూజ చేసారు . ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కొత్త లైబ్రరీ ల ఏర్పాటు తో పాటు పాత లైబ్రరీ ల అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు . రూ 35 లక్షలతో రాయికల్ పట్టణం లో,సారంగాపూర్, చల్ గల్ లో లైబ్రరీ ల ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు .1 కోటి రూపాయల తో జిల్లా కేంద్రం ధరూర్ క్యాంప్ లో నిర్మాణ పనులు చేపట్టినట్లు చెప్పారు .రాష్ట్రం లో 11 వ ఎస్సీ స్టడీ సర్కిల్ ,బీసీ స్టడీ సర్కిల్ లు జగిత్యాల లో ఏర్పాటు చేసినట్లు తెలిపారు .గాంధీనగర్ లో 18 కోట్లతో బ్లాక్ స్పాట్ రోడ్డు ,16 కోట్ల తో జగిత్యాల తిప్పన్నపేట రహదారి మంజూరు చేయటం జరిగిందని అన్నారు .జగిత్యాల పట్టణం లో లేఅవుట్ ప్రకారం నిర్మాణాలు చేపట్టి పట్టణ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ స్పందన,మాజీ మున్సిపల్ చైర్మన్ లు గిరి నాగభూషణం అడువాల జ్యోతి లక్ష్మణ్,మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, డి ఈ నాగేశ్వర్,ఏఈ శరన్,నాయకులు బాలే శంకర్, ఆనంద్ రావు,పంబాల రామ్ కుమార్, ముస్కు నారాయణ రెడ్డి ,డిష్ జగన్,చేట్పల్లి సుధాకర్ ,కోలగని సత్యం,కూతురు రాజేష్,పిట్ట ధర్మరాజు ,దుమాల రాజ్ కుమార్ బోడ్ల జగదీష్,గిరి,మహేష్ రామకృష్ణ రెడ్డి సుమన్ రావు,వంశీ,నక్కగంగాధర్,మ్యాకల పవన్ ,ఉప్పరి రెడ్డి,రాజేష్, శ్రీనివాస్, కూతురు శేఖర్,క్రాంతి, ఏనుగుల రాజు,భిక్షపతి,రవి శంకర్ ,చిట్ల మనోహర్ జంగిలి శశి పులి నర్సయ్య మతీన్ ,రహీం, నక్క అశోక్, విద్యార్థులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ మండల ప్రధానకార్యదర్శిగా నరేష్

చిట్యాల రూరల్, మే 15, ప్రభాతవార్త:

మండలంలోని గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన గరిషె నరేష్ బీజేపీ మండల ప్రధానకార్యదర్శిగా నియమితుల య్యారు. ఆపార్టీ మండల అధ్యక్షుడు పీకే వెంకన్న బుధవారం కార్యవర్గం జాబితాను ప్రకటించారు. జాతీయవాద ఉద్యమాలకు ఆకర్షితుడైన ఆయన చిన్ననాటి నుండి ఆర్ఎస్ఎస్, విద్యార్థి దశలో ఏబీవీపీలో కళాశాల అధ్యక్షుడిగా, చౌటుప్పల్ పట్టణ అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి, సహాయ కార్యదర్శిగా, బీజేవైఎం చిట్యాల మండల అధ్యక్షుడిగా పనిచేశారు. ప్రస్తుతం బీజేవైఎం నకిరేకల్ నియోజకవర్గ కన్వీనర్ గా పనిచేస్తున్నారు.

# చొప్పదండి వార్త



## ఆలయ గోవులకు గడ్డి కట్టల వితరణ

చొప్పదండి ,ప్రభాతవార్త :



చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలోని ఆలయ ఆవులకు గడ్డి కట్టలను వితరణగా అందజేసి భక్తిని చాటుకున్నారు ఈ మేరకు మండల పరిధిలోని రుక్మాపూర్ గ్రామానికి చెందిన మేకల పోచయ్య జ్ఞాపకార్థం ఆయన భార్య మేకల కనకమ్మ కొడుకు కోడలు మేకల తిరుపతి లావణ్యలు గడ్డి కట్టలను వితరణగా అందజేసి భక్తిని చాటుకున్నారు ఆలయ ప్రధాన అర్చకులు సింహాచలం జగన్మోహన్ స్వామి శ్రీ భాష్యం నవీన్ కుమార్ వారికి ఆశీర్వచనాలను అందజేశారు ఈ సందర్భంగా వారు 50 ఒక్క కట్టలను వితరణగా అందజేశారు ఈ కార్యక్రమంలో ట్రాక్టర్ డ్రైవర్ గాండ్ల అంజయ్య గోవుల సంరక్షకులు కైరి మల్లేశం సంబోజి భాను హర్ష తదితరులు పాల్గొన్నారు.

## మండల విద్యాధికారిగా మోహన్ నియామకం

చొప్పదండి, ప్రభాతవార్త:



చొప్పదండి మండల ఇన్చార్జి విద్యాధికారిగా పి మోహన్ నియామకం అయ్యారు ఈ మేరకు విద్యాశాఖ అధికారులు ఉత్తర్వులను విడుదల చేశారు మండల పరిధిలోని కాట్నపల్లి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపా ధ్యాయులుగా విధులను నిర్వర్తిస్తున్న పి మోహన్ ను మండల విద్యాధికారిగా నియమించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు కృషి చేస్తానని తెలిపారు.

## మండల విద్యాధికారి సందర్శన

గోదావరిఖని, ప్రభాతవార్త:



సింగరేణి సెక్టార్2 హైస్కూల్‌ను రామగుండం మండల విద్యాధికారి గడ్డం చంద్రయ్య గురువారం సందర్శించారు. పాఠశాలలో 10వ తరగతిలో విద్యార్థుల ఉత్తీర్ణత, మార్కుల వివరాలు తెలుసుకుని మంచి మార్కులు సాధించే దిశగా విద్యార్థులను ప్రోత్సహించినందుకు అభినందించారు. పాఠశాలకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం తరుపున పాఠశాలకు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.శ్రీనివాస్, జూనియర్‌అసిస్టెంట్‌వి.పూర్ణచందర్ పాల్గొన్నారు.

# నేడు రుద్రంగిలో మంత్రుల పర్యటన

-రెవెన్యూ, హౌసింగ్ ఐపి.ఆర్ శాఖ మంత్రి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు

-రెవెన్యూ, బీసీ శాఖ మంత్రుల పర్యటనకు చేయాల్సిన ఏర్పాట్లపై ప్రభుత్వ విప్ సమీక్ష సమావేశం

రుద్రంగి ప్రభాత వార్త:





రుద్రంగి మండల కేంద్రంలో రెవెన్యూ, హౌసింగ్ ఐపి.ఆర్ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. మంత్రుల పర్యటన నేపథ్యంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి గితే లతో కలిసి చేయాల్సిన ఏర్పాట్ల పై ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ గురువారం గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ . భూ సమస్యల పరిష్కారమే లక్ష ్యంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన ఆర్వోఆర్ చట్టం భూ భారతి చట్టం ముందస్తుగా 4 మండలాల్లో పైలట్ ప్రాజెక్టు కింద నిర్వహించామని, ప్రస్తుతం ప్రతి జిల్లాలో ఒక మండలం రాజన్న సిరిసిల్ల జిల్లాలో రుద్రంగి భూ భారతి చట్టం ద్వారా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని వెల్లడించారు. గతంలో ప్రభుత్వ భూములు వ్యవసాయ చేస్తున్న పేదలకు, దళితులు గిరిజనులకు అసైన్డ్ పట్టాలు, పోడు భూముల పట్టాలు పంపిణీ చేశామని గుర్తు చేశారు. గత ధరణి చట్టం సమయంలో అసైన్మెంట్ ప్రక్రియ పూర్తిగా నిలిచిపోయిందని పేర్కొన్నారు. ధరణి వ్యవస్థతో పేదలకు అనేక ఇబ్బందులు వచ్చాయని, సమస్యల పరిష్కారానికి రూల్స్ తీసుకుని రాలేదని తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రైతులకు ఇచ్చిన హామీ మేరకు నూతనంగా భూ భారతి చట్టం రూల్స్ తో సహా ప్రవేశపెట్టిందని పేర్కొన్నారు. ప్రతి నియోజకవర్గంలో ఎమ్మెల్యే అధ్యక్షుడిగా అసైన్మెంట్ కమిటీలను కూడా ప్రభుత్వం ప్రవేశ పెట్టిందని ప్రభుత్వ విప్ తెలిపారు. అసైన్మెంట్ కమిటీల ద్వారా ప్రభుత్వ భూములలో సాగు చేసుకుంటూ పట్టాలు రాని అర్హులు ఎవరైనా ఉంటే వారికి తప్పనిసరిగా అందజేస్తామని ప్రకటించారు. రుద్రంగి మండల కేంద్రానికి నేడు సాయంత్రం 4 గంటలకు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రవాణా, బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ వస్తారని తెలిపారు. రుద్రంగి మండలంలో మంజూరైన 243 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమం కూడా హౌసింగ్ శాఖ మంత్రి చేతులమీదుగా జరుగుతుందని తెలిపారు. రుద్రంగిలో ఇంటి కోసం పేదలు చేసుకున్న దరఖాస్తులు ఇంకా ఏమైనా పెండింగ్ లో ఉంటే వెంటనే మంజూరు చేయాలని జిల్లా ఉన్నతాధికారులను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదేశించారు. మంత్రి పర్యటనకు రైతులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపు ఇచ్చారు. అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ.. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసే ఏర్పాటు పూర్తి చేయాలని ఆదేశించారు. రుద్రంగి గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద రెవెన్యూ సదస్సు నిర్వహణకు అవసరమైన అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేయాలని, సంబంధిత ప్రజా ప్రతినిధులను ప్రోటోకాల్ ప్రకారం ఆహ్వానించాలని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కు సూచించారు. రెవెన్యూ సదస్సుల వద్ద పారిశుధ్య నిర్వహణ, లైటింగ్ మొదలగు ఏర్పాట్లను ఎంపీడీవో పకడ్బందీగా పూర్తి చేయాలని, హెలిపాడ్ వద్ద పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలని, టెంట్, కుర్చీలు, సభా వేదిక వంటి ఏర్పాట్లను ఆర్ అండ్ బి అధికారి పకడ్బందీగా చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. మంత్రి పర్యటన నేపథ్యంలో అంబులెన్స్ అందుబాటులో పెట్టాలని, నిరంతరాయంగా విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని సమావేశం వద్ద ఫైర్ ఇంజన్ అందుబాటులో పెట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల ముగ్గు పోసి ప్రారంభించే కార్యక్రమ ఇంటి స్థలాలు, హెలిపాడ్, బహిరంగ సభా వేదిక, రెవెన్యూ సదస్సులు జరిగే సభ వేదిక, గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన భూభారతి సహాయ కేంద్రం వంటివి పరిశీలించారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వి.రాధాబాయ్ , తహసిల్దార్ శ్రీలత, ఎంపీడీవో నటరాజ్, ఈఈ ఆర్‌బీ వెంకట రమ ణయ్య, ప్రాజెక్టు డైరెక్టర్ హౌసింగ్ శంకర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి రజిత, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రికి వచ్చే రోగులకు నాణ్యమైన వైద్యం అందించాలి

చందుర్తి,మే 15: ప్రభాతవార్త:



ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు నాణ్యమైన వైద్యం అందించాలని జిల్లా వైద్యాధికారిని రజిత అన్నారు. చందుర్తి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కాయకల్ప అసెస్మెంట్ జిల్లా టీం తో గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నాణ్యతతో కూడిన సదుపాయాలు వైద్య సహాయము పొందే వ్యాధిగ్రస్తులకు అందుబాటులో ఉంచాలని ఉద్దేశంతో ఆరోగ్య కేంద్రమును తనిఖీ చేశామన్నారు.

ఆస్పత్రి పరిసరాలతో పాటు ఆసుపత్రి లోపల పరిశుభ్రతతో పాటు, వ్యాధిగ్రస్తులకు, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బందికి త్రాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్ సౌకర్యం, బిల్డింగ్ నాణ్యత ప్రమాణాలను జిల్లా క్వాలిటీ సిబ్బందితో తనిఖీ నిర్వహించమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్వాలిటీ టీం ఎన్ హెచ్ ఎం డి పి ఓ రాజేందర్, క్వాలిటీ మేనేజర్ సింధుజ స్థానిక వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువత మెగా జాబ్ మేళా సద్వినియోగం చేసుకోవాలి

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



ఈ నెల 18న గోదావరిఖనిలో నిర్వహించబోయే మెగాజాబ్ మేళాని సద్వినియోగపర్చుకోవాలని ఐఎన్‌టియుసి కేంద్ర కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్, ఆర్జీ 3 ఓసి1 గని ప్రాజెక్ట్ అధికారి జింగిటి రాజశేఖర్ నిరుద్యోగుల యువతకు సూచించారు. దాదాపుగా 100 పైగా కంపెనీలో, 3000 పైచిలుకు ఉద్యోగాల కొరకు మెగా జాబ్ మేళాను గోదావరిఖనిలోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియం ప్రాంగణంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.మరోసారి ఫైవ్ స్టార్ రేటింగ్ అవార్డు పొందిన గని కార్మికులకు ప్రత్యేక అభినందనలు...ఓసి1 గని ఆపరేషన్ సైట్ ఆఫీస్‌లో గని మొదటి, రెండవ బదిలీ కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రకటించే ఫైవ్ స్టార్ రేటింగ్ అవార్డును మరోసారి దక్కించుకొని గని గౌరవం పెంపొందించిన గని కార్మికులందరికీ ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గని పిట్ కార్యదర్శులు డిటి రావు (ఏఐటియుసి), జి.వెంకటస్వామి (ఐఎన్‌టియుసి), మేనేజర్ డి.రమేష్, అధికారులు ఎల్.వినాయక్, సాయికృష్ణ, కార్మికులు పాల్గొన్నారు. కాగా గని తనిఖీకై వచ్చిన ఆర్జీ 3 జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర్ రావు కార్మికులకు అభినందనలు తెలియజేశారు.

# వేములవాడ వార్త

## ఆధునిక పద్ధతులలో వ్యవసాయం చేస్తూ అధిక లాభాలు పొందవచ్చు

-వ్యవసాయ శాస్త్రవేత్త రజియా సుల్తానా

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:



ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం మరియు వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో రైతులకు వ్యవసాయ విశ్వవిద్యాలయంలోని పరిశోధన ఫలితాలను క్షేత్రస్థాయిలో రైతులకు వ్యవసాయ విజ్ఞానాన్ని అందించాలనే సదుద్దేశంతో ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు ఈ నెల ఐదో తేదీ నుండి జూన్ నెల 13వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా గురువారం వేములవాడ రూరల్ మండలం వట్టెంముల రైతు వేదిక లో రైతు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బాబు జగజ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల, జిల్లెల్ల నుండి డాక్టర్ రజియా సుల్తానా, డాక్టర్ శ్రీనివాస్ ,వేములవాడ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు రామారావు , మండల వ్యవసాయ అధికారి వినీత, విత్తనాభివృద్ధి అధికారి మోనిక, వ్యవసాయ విస్తారణ అధికారి మసూద్ పాల్గొని పంటలపై రైతులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా డాక్టర్ రజియా సుల్తానా మాట్లాడుతూ సాగునీటిని ఆదా చేయడంపై వరి లో తడి పొడి విధానంతో నాటి యాజమాన్యం చేసినట్లయితే 1530 నీటిని ఆదా చేయొచ్చని, మొక్కజొన్న లో జంట సాళ్ళు పద్ధతిలో డ్రిప్ ద్వారా సాగు చేయాలని, బిందు (డ్రిప్) మరియు తుంపర్ల సేద్యం ద్వారా మొక్కలకు నీటిని అందిస్తే నీటి వినియోగ సామర్థ్యం 85-90 పెంచవచ్చన్నారు. ు . డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ రసాయన ఎరువులను, పురుగు మందులను సిఫారసు చేసిన మోతాదులో మాత్రమే వాడాలని, జీవ నియంత్రణ పద్ధతులు, సమగ్ర సస్యరక్షణ పద్ధతులు అనుసరించాలని, మట్టి నమూనా పరీక్ష చేయించుకోవాలని సూచించారు. ప్రేమ్ సాయి మాట్లాడుతూ పంట మార్పిడి లో భాగంగా ఆయిల్ పామ్ పంట సాగుకు ప్రభుత్వం ప్రోత్సాహకాలు అందిస్తుందని రైతులు సద్వినియోగ పరచుకోవాలని సూచించారు. ఏ డి ఏ రామారావు మాట్లాడుతూ తక్కువ యూరియా వాడి సాగు ఖర్చు తగ్గించుకోవాలని. అవసరం మేర రసాయనాలను వాడి నేల ఆరోగ్యాన్ని కాపాడాలని, చెట్లని పెంచి పర్యావరణాన్ని కాపాడాలని రైతులను కోరారు. విత్తరాభివృద్ధి సంస్థ అధికారి మోనిక మాట్లాడుతూ లో రైతులకు విత్తనాల లభ్యత గురించి వివరించారు.

## సైబర్ నేరాలపై అవగాహన ఎస్సై రాహుల్ రెడ్డి

ప్రబాత వార్త కోనరావుపేట:

కొనరావుపేట మండలం శివంగలపల్లె గ్రామంలో సైబర్ నేరాలపై గ్రామస్తులకు ఎస్ఐ రాహుల్ రెడ్డి అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోని నేరాలు నియంత్రణకు సీసీ కెమెరాలు అమర్చుకోవాలని చట్ట వ్యతిరేకమైన పనులు చేస్తే పోలీసులకు సమాచారం అందించాలని మద్యం సేవించి వాహనాలు నడపరాదని మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై కేసు నమోదు చేస్తామని అన్నారు చట్టాలపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని అన్నారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# 58.43కోట్ల అభివృద్ధి పనులు

-గత ఏడాదిలో రామగుండంలో పూర్తి చేశాం
నగరంలో డార్క్ స్పాట్ లేకుండా 352 నూతన విద్యుత్ స్తంభాల ఏర్పాటు
-రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

గోదావరిఖని, ప్రభాతవార్త: 58 కోట్ల 43 లక్షల విలువగల అభివృద్ధి పనులను గత సంవత్సర కాలంలో రామగుండం నగరంలో పూర్తి చేయడం జరిగిందని రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 15వ ఆర్థిక సంఘం ద్వారా 9 కోట్ల 64 లక్షల రూపాయలు, ఎల్ఆర్ఎస్ ఇంట్రెస్ట్ ఫండ్స్ క్రింద 84 లక్షల రూపాయలు, 14వ ఆర్థిక సంఘం క్రింద 50 లక్షల రూపాయలు, టి.యు.ఎఫ్.ఐ.డి.సి క్రింద 45 కోట్ల రూపాయలు, ప్రత్యేక అభివృద్ధి కింద కోటి 84 లక్షల రూపాయలు, వరద సహాయ నిధుల కింద 65 లక్షల రూపాయల తో వివిధ అభివృద్ధి పనులు పూర్తి చేసామని అన్నారు. నగరంలో డార్క్ స్పాట్ లేకుండా విద్యుత్ స్తంభాల ఏర్పాటుకు ప్రాధాన్యత కల్పించామని అన్నారు. త్రాగునీటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని, చాలా రోజులుగా పెండింగ్ లో ఉన్న సిసి రోడ్లు నూతన డ్రెయిన్ నిర్మాణ పనులు పూర్తి చేశామని, మెరుగ్గా పారిశుధ్య నిర్వహణ చేసేందుకు పకడ్బందీ చర్యలు తీసుకున్నామని అన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధుల వినియోగించి 80 లక్షల రూపాయలతో 8 ట్రాక్టర్లు, 65 లక్షల 50 వేల రూపాయలతో 8 ట్రాలీలు, 47 లక్షల రూపాయలతో 5 ట్రాక్టర్ విత్ ట్రాలీలను, 76 లక్షల రూపాయలతో 2 జేసిబి లను మెరుగ్గా పారి శుధ్యం నిర్వహిం చేందుకు కొనుగోలు చేశామని తెలి పారు.



పారిశుధ్య సిబ్బం దికి అవసర మైన భద్రత సామాగ్రి కోసం 4 లక్షల 50 వేలు ఖర్చు చేశామని అన్నారు. 83 లక్షల రూపాయలతో డ్రై రిసోర్స్ కేంద్రం, 5 ఇంక్లైన్ కాలనీ వద్ద కోటి 43 లక్షల రూపాయలతో అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులు పూర్తి చేశామని కలెక్టర్ తెలిపారు. 4 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తూ రామగుండం నగరంలో నీటి సరఫరా కనెక్షన్స్ అవసరమైన డిస్ట్రిబ్యూషన్ పైప్ లైన్ వేయడం వంటి పనులు పూర్తి చేశామని అన్నారు. రామగుండం నగరంలో డార్క్ స్పాట్ ఉండకుండా ఎల్ఆర్ఎస్ వడ్డీ సొమ్మును వినియోగించి 20 లక్షల రూపాయలతో స్ట్రీట్ లైట్స్, 25 లక్షల రూపాయలతో 400 ఎల్ఈడి లైట్స్, 36 లక్షల రూపాయలతో విద్యుత్ స్తంభాల తరలింపు పనులు చేపట్టి పూర్తి చేశామని అన్నారు. నగరంలో 352 నూతన విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసి డార్క్ స్పాట్ లేకుండా చేశామని అన్నారు. తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (టియూఎఫ్ఐడిసి) ద్వారా 45 కోట్ల రూపాయలు ఖర్చు చేసి నగరంలోని వివిధ డివిజన్ లలో అవసరమైన చోట సీసీ రోడ్లు మురికి కాల్వ నిర్మాణ పనులు పూర్తి చేశామని అన్నారు. ప్రత్యేక అభివృద్ధి నిధుల ద్వారా కోటి 80 లక్షల రూపాయలతో సిసి రోడ్డు అండ్ గ్రౌండ్ డ్రైనేజ్, ఓపెన్ డ్రెయిన్ నిర్మాణ పనులు పూర్తి చేసామని అన్నారు. వరద సహాయక నిధుల నుంచి 65 లక్షల రూపాయలు ఖర్చు చేసి మ్యాన్ హోల్స్ ను మరమ్మతు పనులు పూర్తి చేశామని అన్నారు. గత సంవత్సర కాలంలో ప్రభుత్వం ఈ 58 కోట్ల 43 లక్షలు ఖర్చుచేసి అభివృద్ధి పనులు పూర్తి చేశామని, రాబోయే రోజులలో కూడా రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కు మరిన్ని ఖర్చు చేసి, ప్రజలకు మెరుగైన వసతులు కల్పించేందుకు అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతు న్నాయని తెలిపారు.

## రెవెన్యూ సదస్సులో వచ్చిన ప్రతి దరఖాస్తును పరిష్కరించాలి

### ఎలిగేడు తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

ప్రభాత వార్త-ఎలిగేడు:



ఏళ్ల తరబడి ప్రజల భూ సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకువచ్చిందని పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ కోయ. అన్నారు ఎలిగేడు తాసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి అధికారులతో రివ్యూ నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎలిగేడు మండలాన్ని పైలట్ మండలంగా ఎంపిక చేసి రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్న అన్నారు రెవెన్యూ సదస్సులో వచ్చి ప్రతి దరఖాస్తును పరిశీలించి పరిష్కరించాలని ఆదేశించారు భూ సమస్యల పరిష్కారం కోసం వచ్చిన దరఖాస్తులను నోటీసులు జారీ చేసి భూభారతి చట్టం ప్రకారం పరిష్కరించాలన్నారు రెవెన్యూ సదస్సులో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు కలెక్టర్ వెంట పెద్దపల్లి ఆర్డీవో గంగయ్య తహసిల్దార్ యాకయ్య డిప్యూటీ తాసిల్దార్లు పాల్గొన్నారు

## కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిద్దాం

సత్తుపల్లి మే 15 ప్రభాత వార్త: కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్.డి.ఏ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ కార్మిక హక్కులను కాలరాసి కార్మికులను తిరిగి బానిసలుగా మార్చేలా కుట్రలు పన్నుతున్నదని సత్తుపల్లి ఐఎన్టియుసి బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతి కుమార్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. కార్మిక సంఘాలను నిర్వీర్యం చేయడం వంటి కుట్రలను పన్నుతున్నదని క్రాంతి కుమార్ ఆరోపించారు.

## జాతీయ స్థాయి కరాటేలో రెండు పతకాలు సాధించిన ముత్తారం విద్యార్థిని

ముత్తారం, ప్రభాతవార్త:




ఈ నెల 9 నుంచి 11 వరకు మలేషియాలోని ఐపో సిటీలో జరిగిన అంతర్జాతీయ స్థాయి కరాటే ఛాంపియన్ షిప్ పోటీల్లో ముత్తారం మండలం దరియాపూర్ గ్రామ తెలంగాణ మోడల్ స్కూల్ ఇంటర్మీడియట్ విద్యార్థిని మెట్టు హాసినీ ప్రతిభ కనబరిచి రెండు మెడల్స్ ను సాధించింది. బాలికల సీనియర్ కేటగిరి కటా విభాగంలో స్వర్ణ పతకం, కుమితి 61 కేజీల విభాగంలో రజత పతకం గెలుచుకుంది. కరాటేపై మక్కువతో సెన్సాయ్ కె.సమ్మయ్య వద్ద శిక్షణ పొందింది. హాసినీ జాతీయ స్థాయి వరకు రాణించడంలో తల్లి దేవి ప్రోత్సాహం కూడా ఎంతో ఉంది. అంతర్జాతీయ కరాటే పోటీల్లో రెండు పతకాలను సాధించిన విద్యార్థిని హాసినిని దరియాపూర్ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ సంతోష్ కేసరి ప్రత్యేకంగా అభినందించారు.

## దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయండి

ముత్తారం, ప్రభాతవార్త:



ఈ నెల 20న జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని సిపిఐ మంథని నియోజక వర్గ కార్యదర్శి గౌతం గోవర్ధన్ పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కార్మిక సంఘాలు, స్వతంత్ర ఫెడరేషన్లు, అసోసియేషన్లు జాతీయ సమ్మెకు పిలుపు నిచ్చాయని తెలిపారు. మంథని నియోజక వర్గంలో ఉన్న సంఘటిత, అసంఘటిత రంగంలో పని చేస్తున్న కార్మిక వర్గం సింగరేణి ఉద్యోగులు, ఆర్టీసీ ఉద్యోగులు, హమాలీలు, వర్తక వాణిజ్య సంస్థల్లో పని చేస్తున్న సిబ్బంది, గుమాస్తాలు, బ్యాంక్ ఉద్యోగులు, వైద్య, ఆరోగ్య సిబ్బంది, కేంద్ర ప్రభుత్వ పథకాల్లో పని చేస్తున్న సిబ్బంది సమ్మెలో పాల్గొని కేంద్రంలోని మోడీ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.

# మంథని వార్త

## గీట్ల సేవలు మరవలేనివి

ప్రభాత వార్త ఎలిగేడు:



పెద్దపెల్లి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత గిట్ల ముకుంద రెడ్డి చేసిన సేవలు మరవలేనివని కాంగ్రెస్ నాయకుడు తాటి పెల్లి సతీష్ బాబు అన్నారు గురువారం గీట్ల జయంతిని పురస్కరించుకొని ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు అనంతరం ఎలిగేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ప్రకాష్ సాయి తేజ నారాయణతో పాటు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు

## కాంగ్రెస్ నేత సత్తు శ్రీనివాస్ రెడ్డి ఔదార్యం

### నిరుపేద కుటుంబానికి బియ్యం అందజేత

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త:



తంగళ్ళపల్లి మండలం మండేపల్లి గ్రామ పంచాయతీ కార్మికురాలు పోచ ఎల్లవ్వ అనే మహిళ అనారోగ్యంతో మృతిచెందగా ఆమె కుటుంబానికి కాంగ్రెస్ నేత సత్తు శ్రీనివాస్ రెడ్డి 50 కేజీల బియ్యాన్ని అందజేసే ఔదార్యాన్ని చాటారు. ఈ సందర్భంగా నిరుపేద కుటుంబానికి సాయం అందించిన సత్తు శ్రీనివాస్ రెడ్డికి మృతురాలి కుటుంబ సభ్యులు, గ్రామస్తుల కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిషరేష్ జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నమనేనీ ప్రశాంత్, గ్రామ శాఖ అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి, మండల అధ్యక్షురాలు హరిక రెడ్డి, యాస రాజేష్, అమరగొండ బాలయ్య, తంగళ్ళపల్లి రవి, పెద్ది పర్శరం గౌడ్, బుర్ర బబ్లు, చెక్కపల్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు..

## పలు కుటుంబాలకు ఫ్రెండ్స్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ చేయూత

మెట్పల్లి అర్బన్, ప్రభాతవార్త :



పట్టణంలోని చావిడి ప్రాంతంలో నివసిస్తున్న బేతం హరీష్, పట్ట ణంలోని మెట్టు రాజం అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుం బాలను గురు వారం ఫ్రెండ్స్ వెల్ఫేర్ చారిట బుల్ ట్రస్ట్ వారు పరామ ర్శించారు. వారి కుటుం బాలకు కావలసిన నిత్య వసర ఆహార సరుకులు, 25 కేజీల బియ్యమును అందజేయడం జరిగింది. అనంతరం ట్రస్టు సభ్యులు మాట్లాడుతూ పట్టణంలోని ఎక్కడైనా బీద కుటుంబాలకు చేయుత నిచ్చేందుకు ట్రస్ట్ ఎల్లవేళలా ముందుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షుడు సురిగి శ్రీనివాస్, కంబ సురేష్, మణిదీప్, సన్నీ, రవితేజ తదితరులు పాల్గొన్నారు

# ఈనెల 17న అండర్ 25 క్రికెట్ సెలక్షన్స్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**
ఉమ్మడి కరీంనగర్ జిల్లా క్రికెట్ సంఘం, కె.డి.సి.ఏ. ఆధ్వర్యములో అండర్ 25 క్రికెట్ సెలక్షన్సుజిల్లా వ్యాప్తంగా నిర్వహించనున్నట్లు అధ్యక్ష, కార్యదర్శిలు వి. ఆగంరావు, యన్. మురళీధర్రావులు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 17 తేదీన జగిత్యాల జిల్లాలోని మూడు నియోజకవర్గాలు జగిత్యాల, కోరుట్ల, ధర్మపురి కి చెందిన క్రీడాకారులు జగిత్యాల యందు స్వామి వివేకానంద మినీస్టేడియం నందు ఉదయం 9 గంటల నుండి సెలక్షన్లు ప్రారంభించుచున్నట్లు జగిత్యాల జిల్లా ఇంచార్జిజిల్లా కార్యదర్శి దాడి జలపతి తెలిపినారు. ఈ సెలక్షన్లో పాల్గొనే క్రీడాకారులు తేది : 01092000 సంవత్సరం నుండి జన్మించినవారు అర్హులు అని తెలిపినారు. ఈ సెలక్షన్లో పాల్గొను క్రీడాకారులు తమ స్వంత కిట్స్ ,తెల్లదుస్తులు ధరించవలెనన్నారు. అలాగే తమ వెంట పాస్పోర్టు సైజ్ ఫోటోతో పాటు పుట్టినతేది ఒరిజినల్ సర్టిఫికెట్, ఎస్.ఎస్.సి., ఇంటర్ మెమో, ప్రస్తుత సంవత్సరం స్టడీ బోనాఫైడ్ సర్టిఫికెట్, ఆధార్ కార్డు, పాన్ కార్డు ఒరిజినల్ సర్టిఫికెట్స్ తమ వెంట తెచ్చుకోవాలని తెలిపినారు. ఈసెలక్షన్స్ సీనియర్ కోచ్లు మహేష్, కిరణ్, పొన్నం సాయిలు, అయిలేని యాదవ్ ఆధ్వర్యంలో జరుగుతాయని ఇంచార్జి దాడి జలపతి తెలిపారు. మరిన్ని వివరములకై సెల్: 9948064712 నందు సంప్రదించగలరు.

# ఉస్మానియా యూనివర్సిటీ నుండి డాక్టరేట్ పొందిన దాసరి ప్రభాదేవి

**జగిత్యాల బ్యూరో, ప్రభాత వార్త:**



జగిత్యాలజిల్లా కోరుట్లమండలం మాదాపూర్ గ్రామానికి చెందిన దాసరి ప్రభాదేవి ప్రఖ్యాతి గాంచిన 100 సంవత్సరాల చరిత్ర కలిగిన ఉస్మానియా యూనివర్సిటీ నుండి డాక్టరేట్ పట్టా అందుకుని గ్రామానికి గర్వకారణంగా నిలిచారు. కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో ఐడెంటిటి ఆఫ్ ఆసిస్ మేనేజ్మెంట్ ఇన్ పబ్లిక్ క్లౌడ్ ఫ్రేమేవర్క్స్ అనే అంశంపై పరిశోధన చేసి, ఉస్మానియా యూనివర్సిటీలోని యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ లో ప్రొఫెసర్ వి బి నరసింహ మార్గదర్శనంలో డాక్టరేట్ పట్టా సాధించారు. తన విజయం గురించి చెబుతూ, "మా కుటుంబం మొత్తం విద్యాపరంగా అభివృద్ధి చెందడం ఎంతో గర్వకారణంగా ఉంది. నా భర్త దాసరి నారాయణ, బంధువు దాసరి రవి ఇద్దరూ ఉస్మానియా యూనివర్సిటీలోనే పీహెచ్.డి చేశారు. మా మరొక బంధువు దాసరి సాయి తేజ అమెరికాలో ఎమ్.ఎస్ చేస్తున్నారు. ఈ విధంగా మా కుటుంబం అంతా ఉన్నత విద్యను అభ్యసించటం నాకు ఎంతో సంతోషాన్ని కలిగిస్తుంది అని తెలిపారు. తన డాక్టరేట్ సాధనలో తోడ్పాటు అందించిన గురువులకు, కుటుంబ సభ్యులకు, బందు మిత్రులకు మరియు మాదాపూర్ గ్రామ ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. నాకు సహకరించిన వారందరికీ మనస్పూర్తిగా ధన్యవాదాలు. నేను ఎల్లప్పుడూ గ్రామ ప్రజలకు విద్యాపరంగా అందుబాటులో ఉంటాను అని ఆమె పేర్కొన్నారు. దాసరి ప్రభాదేవి సాధించిన ఈ విజయంతో మాదాపూర్ గ్రామం లో పలువు అభినందనలు వ్యక్తం చేస్తున్నారు.

## విక్రమ్‌రావు మరణం జర్నలిస్టసమాజానికి తీరని లోటు

**టిడబ్ల్యూజెఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు**
**పెద్దపల్లి, ప్రభాతవార్త:**



ఇండియన్‌ఫెడరేషన్‌ఆఫ్‌వర్కింగ్‌జర్నలిస్ట్స్ (ఐఎఫ్‌డబ్ల్యూజె) జాతీయ అధ్యక్షుడు కోటంరాజు విక్రమ్‌రావు హఠాన్మరణం జర్నలిస్టు సమాజానికి తీరని లోటని తెలంగాణ వర్కింగ్‌జర్నలిస్ట్‌ఫెడరేషన్‌పెద్దపల్లి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పోగుల విజయ్‌కుమార్, సుంక మహేష్‌లు అన్నారు. పెద్దపల్లి బస్టాండ్‌వద్ద గల అమరవీరుల స్తూపం వద్ద గురువారం విక్రమ్‌రావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి, దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ కుటుంబానికి సంతాపం ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు వారైన విక్రమ్‌రావు జర్నలిజం రంగంలో దేశవ్యాప్తంగా గొప్ప గుర్తింపు పొందారని, ఢిల్లీ, లక్నో వంటి నగరాల్లో పలు ప్రఖ్యాత పత్రికల్లో జర్నలిస్టుగా, ఎడిటర్‌గా సేవలందించారని అన్నారు. సుదీర్ఘకాలంగా లక్నోలో నివసిస్తూ జర్నలిస్టుల హక్కుల కోసం నాలుగు దశాబ్దాలకు పైగా పోరాడారని గుర్తు చేశారు. దేశంలో జర్నలిస్టుల సమస్యలపై పోరాటాలకు మార్గదర్శకుడిగా నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్‌మెంబర్‌ఫణి సుదర్శన్, సభ్యులు సబ్బు సతీష్, శ్రీనివాస్, షాబీర్‌పాషా, కాల్వల భాస్కర్‌ఇరుగురాల ప్రశాంత్, మేడి దేవేందర్, నరేష్ తదితరులున్నారు.

## మండల విద్యాధికారి సందర్శన

**గోదావరిఖని, ప్రభాతవార్త:**
సింగరేణి సెక్టార్2 హైస్కూల్‌ను రామగుండం మండల విద్యాధికారి గడ్డం చంద్రయ్య గురువారం సందర్శించారు. పాఠశాలలో 10వ తరగతిలో విద్యార్థుల ఉత్తీర్ణత, మార్కుల వివరాలు తెలుసుకుని మంచి మార్కులు సాధించే దిశగా విద్యార్థులను ప్రోత్సహించినందుకు అభినందించారు. పాఠశాలకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం తరుపున పాఠశాలకు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.శ్రీనివాస్, జూనియర్‌అసిస్టెంట్‌వి.పూర్ణచందర్ పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువత జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలి

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:**



ఈ నెల 18న గోదావరిఖనిలోని జవహర్‌లాల్‌నెహ్రూ స్టేడియంలో సింగరేణి ఆధ్వర్యంలో నిర్వహించనున్న మెగా జాబ్‌మేళాను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని ఆర్జీ 2 జిఎం బి.వెంకటయ్య సూచించారు. 7వ తరగతి నుండి గ్రాడ్యుయేషన్‌విద్యార్హత కలిగిన అభ్యర్థులు 18 నుంచి 30 సంవత్సరాల లోపు వారై ఉండాలని సూచించారు. ఆసక్తి గల అభ్యర్థులు ఆన్‌లైన్‌లేదా ఆఫ్‌లైన్‌లో తమ దరఖాస్తులను చేసుకోవాలని తెలిపారు. సుమారు 100కు పైగా కంపెనీలు పాల్గొని సుమారు 3 వేలకు పైగా ఉద్యోగాలు కల్పించనున్నట్లు తెలిపారు. ఈ సదవకాశాన్ని పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాలకు చెందిన నిరుద్యోగ యువత వినియోగించుకోవాలని సూచించారు.

## స్వగ్రామానికి మృతదేహాన్ని తీసుకువచ్చేందుకు కృషి చేస్తానన్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**జగిత్యాల రూరల్, ప్రభాతవార్త:**



జగిత్యాల మండలం రూరల్ హబ్సీపూర్ గ్రామానికి చెందిన కారం నరసయ్య మలేషియాలో మరణించగా వారి కుటుంబ సభ్యులు గ్రామ నాయకులు విషయాన్ని జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన ఎమ్మెల్యే మలేషియాలో ఉద్యోగం చేస్తున్న కల్లెడ గ్రామానికి చెందిన ఘాజంగి రంజిత్ తో ఫోన్లో మాట్లాడి మృతదేహం ఇండియాకు తీసుకురావాల్సిన చర్యల గురించి మాట్లాడి తెలంగాణ రాష్ట్ర ఎన్నారై అడ్వైజరీ కమిటీతో మాట్లాడుతానని అదేవిధంగా మలేషియాలో ఉన్న ఇండియన్ ఎంబసి అధికారులకు సమాచారం అందించి తీసుకురావడానికి అవసరమైన చర్యలు తీసుకుంటానని వారి కుటుంబ సభ్యులకు తెలిపిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ వెంట నాయకులు ముస్కు నారాయణరెడ్డి రాజేశ్వర్ రెడ్డి గడ్డం నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురి వార్త

## టిడిపి పార్టీ మండల అధ్యక్షులుగా రాయంచు సదాశివ్

**ఎండపల్లి, ప్రభాతవార్త:**



తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులుగా రాయంచు సదాశివ్ ఎన్నికయ్యారు, పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలోనీ ధర్మపురి అసెంబ్లీ నియోజకవర్గంలో ఎండపల్లి మండల టిడిపి పార్టీ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షుడు గా రాయంచు సదాశివ్ ప్రధాన కార్యదర్శిగా పెసరు స్వామి, ఉప అధ్యక్షులు గా సముద్రాల రమేష్, రాయంచు విజయ, కార్యనిర్వాహక కార్యదర్శిగా గరువందుల మల్లేశం, గోల్లే రాజయ్య, పెసరు కవిత, పెసరు రాజయ్య, మడప సత్యనారాయణ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే కాలంలో తెలుగుదేశం పార్టీని ధర్మపురినియోజక వర్గంలో తెలుగుదేశం పార్టీనిబలోపేతం చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పరిశీలకులుగా పెద్దపెల్లి సత్యనారాయణ, అక్కపాక తిరుపతి ,ఒరుగంటి భార్గవ్ రాం, బత్తుల ప్రదీప్, బానోతు రాజేష్ లు పాల్గొన్నారు .

## రైల్వే కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**రైల్వే డిఆర్ఎంకు సిఐటియు నేతల వినతి**
**గోదావరిఖని, ప్రభాతవార్త:**



రైల్వే కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సిఐటియు జిల్లా కోశాధికారి ఎం.రామాచారి విజ్ఞప్తి చేశారు. రామగుండం రైల్వే కాంట్రాక్టు కార్మికులకు జీవో ప్రకారంగా వేతనాలు, బోనస్‌వర్తింప చేయాలని రామగుండం రైల్వే డిపోకు వచ్చిన సౌత్‌సెంట్రల్‌రైల్వే డిఆర్‌ఎం భర్తేష్‌కుమార్‌్కజెన్‌కు తెలంగాణ క్యాజువల్‌కాంట్రాక్ట్‌అండ్‌ఆల్‌హమాలి వర్కర్స్‌యూనియన్(సిఐటియు) ఆధ్వర్యంలో గురువారం వినతి పత్రం అందజేశారు. అన్ని విభాగాల కాంట్రాక్ట్‌కార్మికులకు బోనస్8.33 శాతం వర్తింప జేయాలని, పేస్లిప్స్ ఇవ్వాలని, స్టేషన్‌హౌసింగ్‌కాలనీ హౌస్‌కీపింగ్, రన్నింగ్‌రూమ్‌కాంటాక్ట్‌కార్మికులకు నెలకు 6 నుంచి 7 వేలు మాత్రమే చెల్లిస్తున్నారని, ఏప్రిల్‌నుండి పెరిగిన విడిఎ ప్రకారంగా వేతనాలు స్కిల్‌రూ.760, సెమీ స్కిల్‌రూ632, అన్‌స్కిల్‌రూ.541 చెల్లించేలా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే సిఅండ్‌డబ్ల్యూ హౌస్‌కీపింగ్‌కార్మికులకు నెలకు 12, 15 పని దినాలు మాత్రమే కల్పిస్తున్నారని. నెలకు 26 రోజులు పని దినాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి ఎం.రామాచారి, ఉపాధ్యక్షులు ఎన్.బిక్షపతి, రైల్వే కాంట్రాక్టు కార్మికుల యూనియన్‌నాయకులు జ్యోతి, పద్మ పాల్గొన్నారు.

# నాగేపల్లిలో బ్లాస్టింగ్ విధ్వంసం

**ఇండ్ల మీది పైకప్పు, రేకులు, గోడలు ధ్వంసం**

**ప్రాణాలు అరచేతులో పెట్టుకొని పరుగులు పెట్టిన జనం**

రామగిరి ప్రభాతవార్త:







ఆర్ జి త్రీ, ఓసిపి2 ఉపరితల గనికి సంబంధించి ఓబి మట్టి కుప్పకు వెనకాల కాలువ పనుల కొరకు సంబంధించి సింగరేణి అధికారులు గురువారం మధ్యాహ్నం మట్టి తవ్వకాలు చేస్తుండగా అడ్డుగా వచ్చిన పెద్ద బండరాయిని తొలగించే దశలో ట్రెంచ్ పనులను నిర్వహిస్తున్నారు.ట్రెంచ్ లో ఉన్నటువంటి పెద్ద బండరాయిని తీసే క్రమంలో బ్లాస్టింగ్ నిర్వహించారు. సింగరేణి అధికారుల నిరక్ష్యమ్లో లేక బ్లాస్టింగ్ సిబ్బంది వైఫల్యం కారణంగానో పెద్ద ఎత్తున బ్లాస్టింగ్ జరగడంతో ఆ బ్లాస్టింగ్ కు అతి సమీపంలో ఉన్నటువంటి నాగేపల్లి గ్రామంలోని సి బ్లాక్ లో పదుల సంఖ్యలో ఇండ్లు ధ్వంసం అయ్యాయి. పెద్దపెద్ద రాళ్లు ఇండ్ల పై కప్పు మీద పడడంతో గుణ పెంకులు, సిమెంటు రేకులు, ఇంట్లో ఉన్నటువంటి సామానులు పూర్తిగా ధ్వంసం అయ్యాయి. ఒక్కసారిగా ఉలిక్కిపడ్డ ఇండ్లలో ఉన్నటువంటి జనాలు ప్రాణ భయంతో బయటికి పరుగులు తీశారు. బ్లాస్టింగ్ నుండి వచ్చినటువంటి బండ రాళ్లు ఎక్కడపడితే అక్కడ పడడంతో జనాలు ఎటు వెళ్లాలో తెలియక ఐదు నిమిషాల పాటు ఉక్కిరి బిక్కిరి అయ్యారు. దీంతో ఒక్కసారిగా వందల మంది బ్లాస్టింగ్ దగ్గరికి వెళ్లి అక్కడ ఉన్నటువంటి అధికారులను నిలదీశారు. వారికి సరైన సమాధానం చెప్పలేని అధికారులు చాటు చాటున వెళ్లి పారిపోయే పనిచేశారు. దీంతో బాధితులు సింగ రేణి అధికారులు, ప్రభుత్వా ధికా రులు దిగి వచ్చేంత వరకు ఎన్నో సైతం లెక్కచేయకుండా రోడ్డుపైన కూర్చొని నిరసన చేపట్టారు. దీంతో ఎక్కడికక్కడే భారీగా వాహనాలు నిలిచిపోయాయి. గోదావరిఖని ఏటీపీ మడత రమేష్, మంథని సీఐ, రామగిరి ఎస్సై సంఘటన స్థలానికి వచ్చి ప్రజలకు సర్ది చెప్పే ప్రయత్నం చేశారు. ప్రజలు ససేమిరా అనడంతో ఆర్జి త్రీ జి ఎం సుధాకర్ రావు చేరుకొని బాధితులకు నష్టపరిహారం కల్పిస్తానని చెప్పడంతో ఏసీపి హామీ మేరకు ధర్నా విరమించుకున్నారు. వెంటనే సింగరేణి అధికారులు ధ్వంసమైన ఇండ్ల వివరాలు సేకరించే పనిలో నిమగ్నమయ్యారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**జిల్లా ఆసుపత్రి తనిఖీ చేసిన కలెక్టర్**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:





ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిని తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని డయాగ్నస్టిక్ హబ్, ఆయుర్వేద హోమియో సెంటర్, ఆయుష్మాన్ భారత్ వెల్ నెస్ సెంటర్, మాతా శిశు ఆసుపత్రిలో ఉన్న డెంటల్ సెంటర్, కంటి విభాగం, గర్భిణీ మహిళల వార్డు, ల్యాబ్, ఆరోగ్య మహిళా కౌంటర్ల, 2డి ఎకో రూం, వివిధ ఓపి రూమ్‌లను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, డయాగ్నోస్టిక్ హబ్ వద్ద అన్ని రకాల వైద్య పరీక్షలు తప్పనిసరిగా జరగాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఔట్ పేషెంట్ సంఖ్య పెరగాలని, దీనికి జిల్లా యంత్రాంగం నుంచి పూర్తి స్థాయిలో సహకారం అందిస్తామని అన్నారు. మెడికల్ రీయింబర్స్ మెంట్ బిల్లులు ఎప్పటికప్పుడు క్లియర్ చేయాలని అన్నారు. ఆసుపత్రిలో రోగులు, వారి సహాయకులు కూర్చునే విధంగా అధికంగా కుర్చీలు వేయాలని, ఓపి రూమ్ వద్ద సీటింగ్ అరేంజ్మెంట్స్ పెంచాలని కలెక్టర్ సూచించారు. ఆసుపత్రిలో రోగులు వీక్షి ంచేందుకు వీలుగా 2,3 ప్రదేశాలలో టీవీలు ఏర్పాటు చేయాలని తెలిపారు. నూతనంగా ఆసుపత్రికి వచ్చిన ఆర్.ఎం.ఓ డాక్టర్ విజయ్ జిల్లా కలెక్టర్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, ఆర్.ఎం.ఓ డాక్టర్ విజయ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా నిరు పేదలను యువ వికాసం లబ్ధిదారులుగా ఎంపిక చేయాలి

**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:

జిల్లాలో పారదర్శకంగా నిరు పేదలను యువ వికాసం లబ్ధిదారులుగా ఎంపిక చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ రాజీవ్ యువ వికాసం పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ సిరిసిల్ల జిల్లాలో రాజీవ్ యువ వికాసం క్రింద మనకు 36 వేల 819 దరఖాస్తులు వచ్చాయని, వీటిని మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మున్సిపల్ కమిషనర్లు పరిశీలించి 30 వేల 627 దరఖాస్తులను బ్యాంకులకు పంపించడం జరిగింది అన్నారు. 6 వేల 192 దరఖాస్తులను వివిధ కారణాల తో తిరస్కరించామని తెలిపారు.బ్యాంకులు 30 వేల 627 దరఖాస్తుదారుల బ్యాక్ గ్రౌండ్ స్ర్కూట్ ని పూర్తి చేశాయని తెలిపారు. గంభీర్ రావు పేట మండలంలో దళారులు యువ వికాసం పథకం క్రింద యూనిట్ ఇప్పిస్తామని ప్రజల నుంచి డబ్బులు తీసుకుంటున్నట్లు సమాచారం అందుతుందని, పారదర్శకంగా యువ వికాసం యూనిట్ల ఎంపిక జరుగుతుందని ఎవరు డబ్బులు ఇవ్వాల్సిన అవసరం లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. సిరిసిల్ల జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు పారదర్శకంగా జరిగిందని, అదేవిధంగా ప్రభుత్వ నియమ నిబంధనలను పాటిస్తూ నిరుపేదలకు ప్రథమ ప్రాధాన్యత కల్పిస్తూ పారదర్శకంగా వికాసం లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.దళారుల ఒత్తిడి లేకుండా పేదలకు మాత్రమే పథకం అందాలని, ఎక్కడైనా అనర్హులకు చేరితే సమానత అధికారులపై కూడా చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రజలను మోస గిస్తున్న దళారుల పట్ల కూడా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని జాగ్రత్తగా ఉండాలని కలెక్టర్ హెచ్చరించారు.ఈ సమావేశంలో డి ఆర్ డి ఓ శేషాద్రి, ఎల్ డి ఎం మల్లికార్జున్, మైనార్టీ వెల్ఫేర్ అధికారి భారతి బీసీ వెల్ఫేర్ అధికారి రాజ మనోహర్ ఈ.డి.ఎస్సీ కార్పొరేషన్ స్వప్న, ఎం.పి.డి.ఓ.లు,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# ఇరుకు వంతెనతో రాకపోకలకు ఇబ్బందులు

ప్రబాత వార్త-కోనరావుపేట:



ఇరుకు వంతెనతో రాకపోకలకు వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు.హైలెవల్ వే వంతెన నిర్మించాలని వాహనదారులు, ప్రజలుఅంటున్నారు.రాజన్న సిరిసిల్లా జిల్లా కోనరావుపేట మండలం నిమ్మపల్లి ములవాగుపై ఉన్న ఇరుకు వంతెనతో వాహనదారులు,ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.సిరిసిల్ల జిల్లా కేంద్రం నుండి నిమ్మపల్లి మరిమడ్ల గ్రామాల వరకు నిర్మించిన డౌబుల్ రోడ్డు మార్గంలో ఉన్న ఈ వంతెన ఇరుకుగా ఉన్నది.ఎప్పుడు వాహనాల రద్దీతో ఉండే ఈ వంతెన మార్గం ప్రధాన రహదారి రాజన్న సిరిసిల్లా జి ల్లా,నిజామాబాద్ జిల్లాలను కలిపే ప్రధాన రోడ్డు మార్గం.ఈ మార్గంలో ఇరుకు వంతెన ఉండడంతో వాహన దారులు, ప్రజలు ఇబ్బందులు పడు తున్నారు.మూలవాగుపై ఇరుకుగా ఉన్న పాత వంతెన స్థానంలో పెద్ద కొత్త హైలెవల్ వంతెన నిర్మించాలని సంబంధిత అధికారులను,ఎమ్మెల్యేనువాహనదారులు, మండల ప్రజలు వారు కోరుతున్నారు.

# బీరప్ప జాతర మహోత్సవంలో పాల్గొన్న కేటీఆర్

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త:



తంగళ్ళపల్లి మండలం అంకిరెడ్డి పల్లె గ్రామంలో బీరప్ప కామరతి ల కళ్యాణ మహోత్సవంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీమంత్రి కేటీఆర్ పాల్గొన్నారు.కురుమ సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న బీరప్ప జాతర కళ్యాణ మహోత్సవానికి కేటీఆర్ ముఖ్యఅతిథిగా హాజరై బీరప్ప ఆలయాన్ని దర్శించుకోని ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ బీరప్ప దేవుని ఆశీస్సులతో ప్రజలు అందరూ బాగుండాలని,వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి,పంటలు బాగా పండి పశుసంపదతో తులతూగాలని దేవుని మొక్కుకున్నానని తెలిపారు.బీరప్ప కామరతి ల కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం కేటీఆర్ ను కురుమ సంఘ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు,కురుమ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రుల పర్యటనకు పటిష్ట భద్రత ఏర్పాట్లు

**జిల్లా ఎస్పీ బి గీతే మహేష్**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:

జిల్లాలో రాష్ట్ర మంత్రులు పర్యటనకు పటిష్టం భద్రత ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ మహేష్ తెలిపారు . రాజన్న సిరిసిల్ల జిల్లాలోని రుద్రంగి మండలంలో రాష్ట్ర మంత్రుల బృందం పర్యటన నేపథ్యంలో పటిష్ట భద్రత సందర్భంగా తీసుకోవలసిన భద్రత ఏర్పాట్లపై జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ అధికారులతో సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ రుద్రంగి మండలంలో రాష్ట్ర మంత్రుల బృందం పర్యటన నేపథ్యంలో పోలీస్ అధికారులు,సిబ్బందితో పటిష్ట భద్రత ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు.సభ ప్రాంగణంలో, విఐపి ,జనరల్ గ్యాలరిలో, రూట్ బందోబస్తు,విఐపి పార్కింగ్ , జనరల్ పార్కింగ్ ప్రదేశలలో బందోబస్తులో ఉన్న అధికారులు,సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలన్నారు.ఈ సమావేశంలో వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి,అదనపు ఎస్పీ చంద్రయ్య,సిరిసిల్ల డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ డిఎస్పీ మురళి కృష్ణ, డిసిర్బీ డిఎస్పీ శ్రీనివాస్,సి.ఐ లు మొగిలి, శ్రీనివాస్, వీరప్రసాద్, వెంకటేశ్వర్లు, మధుకర్, నాగేశ్వరరావు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,ఆర్.ఐలు రమేష్, మధుకర్ లు పాల్గొన్నారు.